తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | బుధవారం-30- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 64 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం

## మూసీ ఆక్రమణలపై హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

మూసీనది గర్భంలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. చాదరఘాట్ బ్రిడ్జి నుంచి పాత బస్తీ ఉస్మానియా ఆస్పత్రి మార్చురీ వరకు పలు ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించారు. ఈ స్థలాన్ని వాహనాల పార్కింగ్ కోసం ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. చదును చేసి షెడ్డులు నిర్మించి కిరాయికి ఇస్తున్నారు కబ్జా దారులు. మూసీ ఆక్రమణలపై హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలు చేపట్టారు. 3.10 ఎకరాల మేర కబ్జా చేసి షెడ్డు నిర్మించి అక్రమ వ్యాపారం చేస్తున్నారు ఆక్రమణ దారు తికారం సింగ్.

మిగతా 2లో





# పాత బస్తీ మెట్రో పనులకు గ్రీన్ సిగ్నల్



## హైదరాబాద్ నగరాన్ని పర్యావరణహితంగా మార్చాలని దిశానిర్దేశం

- కోర్ సిటీలో ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని ఆదేశం
- మంచినీటి సరఫరా.. సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ అధికారులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. హైదరాబాద్ నగరాన్ని పర్యావరణహితంగా మార్చాలని దిశానిర్దేశం చేశారు. కోర్ సిటీలో ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని ఆదేశించారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

2లో




# 18 ఏండ్ల తర్వాత నాగార్జున సాగర్ 26 క్రస్ట్ గేట్లు ఎత్తివేత

నల్లగొండ, (తెలంగాణ ముచ్చట్లు)

నాగార్జున సాగర్ నిండు కుండలా మారడంతో.. ఆ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. అయితే జులై నెలలోనే 26 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడం 18 ఏండ్ల తర్వాత ఇదే తొలిసారి. ఇక సాగర్ గేట్లు ఎత్తడంతో..

2లో





# మీ అందరిలో ఒకడిగా ఉంటాను

- రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కు మంచిరోజులు రాబోతున్నయి
- చినుకు చినుకు కలిసి వరద అయినట్లు ప్రతి ఒక్క ఓటును రాబట్టుకోవాలి
- స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి
- 20 నెలల్లోనే కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత

రాజన్న సిరిసిల్ల , (తెలంగాణ ముచ్చట్లు)

20 నెలల కాల వ్యవధిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. సిరిసిల్లలో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. మీ అందరిలో ఒకడిగా ఉంటాను. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కు మంచిరోజులు రాబోతున్నయి. ఇప్పుడు ప్రజలకు కేసీఆర్ విలువ తెలుస్తుంది. స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పట్టుదలతో పని చేయాలి. బూత్ స్థాయిలో మెజారిటీ తీసుకురావాలి. ఎంత పెద్ద నాయకుడైన ఊర్లో మెజారిటీ తీసుకురావాలి. చినుకు చినుకు కలిసి వరద అయినట్లు ప్రతి ఒక్క ఓటును రాబట్టుకోవాలి.

మిగతా 2లో

# తెలంగాణలో యూరియా కొరత ఎందుకొచ్చింది

- రేవంత్ ప్రభుత్వంపై టీ బీజేపీ చీఫ్ ప్రశ్నల వర్షం
- కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధులతో ఖమ్మం జిల్లాలో కోట్లాది రూపాయల అభివృద్ధి జరుగుతోంది
- రాబోయే ఏ ఎన్నికలైనా బీజేపీ అభ్యర్థులదే విజయం

ఖమ్మం , (తెలంగాణ ముచ్చట్లు)

జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని.. అభివృద్ధి మాత్రం లేదని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధులతో ఖమ్మం జిల్లాలో కోట్లాది రూపాయల అభివృద్ధి జరుగుతోందని ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలో రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఏ ఎన్నికలైనా బీజేపీ అభ్యర్థులదే విజయమని జోస్యం చెప్పారు. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టుల గడ్డ కాదని.. ఇకపై బీజేపీ అడ్డా కాబోతోందని ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలో చాలామంది కమ్యూనిస్టులు తనకు టచ్‌లో ఉన్నారని తెలిపారు. కమ్యూనిస్టులు బీజేపీలోకి రావాలని స్వాగతం పలికారు.

మిగతా 2లో



# జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై మంత్రి పొన్నం కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానంపై కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఫోకస్ పెంచాయి. త్వరలో రానున్న ఉప ఎన్నికకు అన్ని పార్టీలు సిద్ధం అయ్యాయి. తాజాగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో స్థానికులకే టికెట్ ఇవ్వనున్నట్లు ఖరాకండిగా చెప్పారు. బయట నుంచి వచ్చిన వారికి టికెట్ ఇవ్వమని తేల్చి చెప్పారు. అందరి అభిప్రాయాలు తీసుకుని పార్టీ అభ్యర్థిని ప్రకటిస్తుందని అన్నారు.

మిగతా 2లో



# ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేయడానికి ముహూర్తం కావాలా ఏంటి?

## రాహుల్ గాంధీకి ప్రధాని మోదీ కౌంటర్

6లో



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

అలాగే 1.30 ఎకరాల మేర కబ్జా చేశారు ఆక్రమణ దారు పూనమ్ చాంద్ యాదవ్. 5.22 ఎకరాల మేర కబ్జా చేశారు జయకృష్ణ. కబ్జా చేసిన వారంతా అక్కడ షెడ్డులు వేసి.. వాటిని అద్దెకు ఇచ్చి వ్యాపారం చేస్తున్నట్లు హైడ్రా అధికారులు వెల్లడిరచారు. బస్సులు, లారీల పార్కింగ్ కోసం కిరాయికి ఇస్తూ ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు స్థానికులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. మూసీ గర్భంలో మట్టిపోసి షెడ్డులని నిర్మించినట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. నర్సరీ బిజినెస్ నిర్వహణ, ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. హైడ్రా అధికారులు తీసుకుంటున్న చర్యలపై పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# పాత బస్తీ మెట్రో పనులకు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలని మార్గనిర్దేశం చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని.. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా.. సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకుగానూ కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. పాతబస్తీలో మెట్రో పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యం చేసిన సహించబోమని హుకుం జారీ చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటేడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని నిర్దేశించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ఓ ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సూచించారు. మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలని నిర్దేశించారు. అనుమతులు, నిబంధనల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. మీరాలం ట్యాంక్ ఎదుట ఏర్పాటు చేసిన ఎస్టీపీలు వాటి సామర్థ్యానికి అనుగుణంగా పని చేసేలా చూడాలని మార్గనిర్దేశం చేశారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో హోటల్ నిర్మించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.





# 18 ఏండ్ల తర్వాత నాగార్జున సాగర్ 26 క్రస్ట్ గేట్లు ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

ఆ దృశ్యాన్ని చూసేందుకు స్థానికులు, పర్యాటకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆ దృశ్యాలను పర్యాటకులు తమ కెమెరాల్లో బంధిస్తూ, మరోవైపు ఫొటోలకు ఫోజులిస్తూ ఎంజాయ్ చేశారు. ఇవాళ ఉదయం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మొదట 14 గేట్లను తెరిచారు. సాయంత్రం నాటికి మొత్తం 26 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 590.00 అడుగులు కాగా, ప్రస్తుతం 586.60 అడుగులకు చేరింది. గేట్లను ఎత్తిన నేపథ్యంలో దిగువ ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

# మీ అందరిలో ఒకడిగా ఉంటాను

(మొదటి పేజీ తరువాయి)




పోయిన కాడనే వెతుక్కోవాలి.. మళ్లీ గులాబీ జెండా ఎగురవేయాలి. ప్రతి ఒక్కరికి సమాధానం చెప్పాలంటే ప్రతి సీటు గెలవాలి అని కేటీఆర్ పేర్కొన్నారు. గత పదేళ్ళలో ప్రజలకు చేయాల్సిన పనులన్నీ చేశాము. ప్రజలు కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి మోసపోయారు. రైతులకు కేసీఆర్ సాగునీళ్లు, రైతుబంధు, రైతుభీమా ఇచ్చారు. కార్యకర్తలందరూ కలిసి పని చేయాలి. మనం కూసున్న చెట్టు కొమ్మను మనమే నరుక్కున్నాము. ప్రజలంతా బీఆర్ఎస్‌కే ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రతి రైతు తినే పళ్ళెంలో మట్టి పోసుకున్నామని బాధపడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు లేదు. రైతుబంధు రాదు, రైతు బీమా రాదు, బోనస్ రాదు. కానీ ఓట్లు ఉన్నప్పుడే నోట్లు వేస్తున్నాడు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

రైతులకు యూరియా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక ప్రభుత్వం మోసం చేస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని మభ్య పెట్టారు. రిజర్వేషన్ల కోసం ఢల్లీపోయి ధర్నా చేస్తామంటున్నారు.. కూట్లే రాయి తీయనోడు ఏట్లే రాయి తీస్తామంటున్నారు. సీఎం చేతిలో ఉన్న పనులు చేయడం లేదు. రేవంత్ రెడ్డిని తిడితే.. బండి సంజయ్‌కి ఏం నొప్పి. తెలంగాణలో గులాబీ జెండా లేకుండా చేయాలి%ా% గోదావరి నీళ్లు ఆంధ్రకు వదిలేయాలి.. అనేది బండి సంజయ్, రేవంత్ రెడ్డి గూడుపుటాని. కేసీఆర్ ఉంటే నీళ్లు, నిధులు ఎవరికి పోనియ్యడనే దురుద్దేశ్యంతో రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కుట్రలు చేస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు. కులం,మతం ముసుగులో మళ్ళీ మోసపోవద్దు. మహిళలకు 2500లు అన్నాడు హామీ ఏమైంది, ఒక్కో మహిళకు రేవంత్ రెడ్డి 50వేలు బాకీ ఉన్నాడు. ఆసరా పెన్షన్లు 4వేలు ఏమైంది. మొదటి ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌ను నిరుద్యోగ యువత అశోక్ నగర్‌లో కొట్టుడు ఒకటే తక్కువ. ఆనాడు చంద్రబాబు, వైఎస్, రోశయ్యల, కిరణ్ కుమార్ రెడ్డిలతో కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నాం. సీఎం రేవంత్ రెడ్డి పిచ్చోడిలా వ్యవహరిస్తున్నారు. సీఎం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. ఢల్లీ పోయి రేవంత్ రెడ్డి పీకిందేమి లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఫాల్తూ మాటలు మాట్లాడుతున్నారు. సీఎం తిట్టుడు బంద్ చేస్తే నేను తిట్టుడు బంద్ చేస్తా. సీఎం దిక్కుమాలిన పనులు చేస్తున్నాడు. ప్రజలు నమ్మి మోసపోయారు. ప్రజలు స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కడితే మళ్లీ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురుతుంది. కార్యకర్తలు బేషజాలకు వెళ్లొద్దు అని కేటీఆర్ సూచించారు.

# తెలంగాణలో యూరియా కొరత ఎందుకొచ్చింది

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం ఖమ్మం జిల్లాలో రామచంద్రరావు పర్యటించారు. ఖమ్మం నగరంలో రామచంద్రరావు రోడ్ షో నిర్వహించారు. నగరంలోని సప్తపది ఫంక్షన్ హాల్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రరావు ఏబీఎన్‌తో మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం అందజేస్తున్న యూరియా లెక్కలకు సంబంధించి రేవంత్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని రామచంద్రరావు ఆరోపించారు. తెలంగాణకు ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటివరకు 6.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాని కేంద్రప్రభుత్వం అందజేసిందని స్పష్టం చేశారు. ఇంకా ఎంత యూరియా కావాలంటే అంత ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. రబీ సీజన్ 20042005లో 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా




అవసరం ఉందని... కానీ తెలంగాణలో 12.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడు యూరియా లేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని.. రబీలో అదనంగా ఉన్న యూరియా ఇప్పుడు ఎందుకు లేకుండా పోయిందని.. ఎందుకు కొరత వచ్చిందో రేవంత్ ప్రభుత్వం పరిశీలించుకోవాలని సూచించారు. రాజకీయాల కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. తాను చెప్పింది తప్పయితే తాను తన పదవికి రాజీనామా చేస్తానని.. మీది తప్పు అయితే మీరు రాజీనామా చేస్తారా అని తుమ్మలకు సవాల్ చేశారు. తుమ్మల తనకు మిత్రులే అది తర్వాత సంగతి అని చెప్పుకొచ్చారు రామచంద్రరావు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై మంత్రి పొన్నం కీలక వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)



కాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతితో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయింది. అయితే తమ స్థానాన్ని తామే దక్కించుకోవాలని బీఆర్ఎస్ వ్యూహాలు రచిస్తోంది. మాగంటి గోపినాథ్ భార్యకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి.. మరోసారి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయాలని పింక్ పార్టీ అధిష్టానం ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఈ స్థానం టికెట్ ఎవరికీ ఇస్తారనే దానిపై బీఆర్ఎస్ ఇంకా క్లారిటీ ఇవ్వలేదు.

**కాంగ్రెస్ కు కలిసొచ్చిన ఉప ఎన్నిక...**

మరోవైపు 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కాంగ్రెస్ పార్టీ దక్కించుకోలేదు. కంటోన్మెంట్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మృతితో వచ్చిన ఉప ఎన్నికలో బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన శ్రీగణేష్ గెలిచారు. ఉపఎన్నిక కాంగ్రెస్ పార్టీకి హైదరాబాద్ నగరంలో ఒక సీటు దక్కినట్లైంది. అయితే ఈ ఉప ఎన్నిక కూడా కాంగ్రెస్ పార్టీకి ఫేవర్ గా ఉండబోతుందా? లేదా? అనేది వేచి చూడాలి. ఈ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టికెట్ కోసం కాంగ్రెస్ పార్టీలో ఫిరోజ్ ఖాన్, అజహరుద్దీన్, నవీన్ యాదవ్, గద్దర్ కూతురు వెన్నెల అధిష్టాన పెద్దలతో మంతనాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరి వీరిలో అధిష్టానం టికెట్ ఎవరికీ ఇస్తుందనేది చూడాలి. త్వరలో జరగనున్న ఈ ఉపఎన్నిక ఏ పార్టీకి లాభం చేకూరుస్తుందో వేచి చూడాలి.

# సుప్రీంకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

- **పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి**

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)




తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. భూవివాదం కేసులో ఎన్ పెద్దిరాజు వేసిన కేసులో.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు క్వాష్ చేసిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు ఆదేశాలపై ఎన్ పెద్దిరాజు సుప్రీంకోర్టులో సవాలు వేశారు. ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ సుప్రీంను ఆశ్రయించారు. ఆ పిటిషన్‌లో హైకోర్టు తీర్పునకు సంబంధించిన అంశాలతో పాటూ జడ్జి పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఎన్ పెద్దిరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. అలాగే ఎన్ పెద్దిరాజుతో పాటు, ఆయన అడ్వకేట్ రితేష్ పాటిల్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి.. తదుపరి విచారణకు పిటిషనర్ అండ్ పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు. అయితే ఈ అంశంపై పిటిషనర్ తరపు న్యాయవాది రితీష్ పాటిల్.. కోర్టు సాక్షిగా క్షమాపణ కోరారు. కేసు విత్‌డ్రా చేసుకునేందుకు అనుమతివ్వాలని కోరారు. కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోవద్దంటూ సీజేఐ ప్రశ్నించారు. కోర్టు ధిక్కరణ నోటీస్‌పై లిఖిత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. సమాధానం ఆమోదయోగ్యంగా ఉంటేనే.. కోర్టు పరిగణలోకి తీసుకుంటుందని సీజేఐ పేర్కొన్నారు. ఈ కేసుపై తదుపరి విచారణను ఆగస్టు 11కు వాయిదా వేశారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక







# వైద్య ప్రమాణాలలో ఖమ్మం జిల్లాను
# ఆదర్శంగా తీర్చిదిద్దాలి..

◆ **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

వైద్య ప్రమాణాలలో ఖమ్మం జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి మంగళవారం వైద్య శాఖ అధికారులతో సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత నెల రోజులలో క్షేత్ర స్థాయి తనిఖీల్లో ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న సిబ్బంది సేవల వినియోగం మరింత ఇంప్రూవ్ చేసుకోవాల్సిన అవసరం ఉన్నట్లు గమనించామని అన్నారు. ఆగస్టు 1 నుంచి ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ లో నమోదు కావాలని, 3 రోజులలో సిబ్బంది రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డ్యూటీ సమయంలో గైర్హాజరు కావడం ఎట్టి పరిస్థితుల్లో సహించమని అన్నారు. వైద్యులు, సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రులకు సకాలంలో హాజరు కావాలని అన్నారు. వైద్య శాఖలో డిప్యూటేషన్ ఆసుపత్రి అవసరాల కోసం మాత్రమే ఉండాలని, వైద్యులు, సిబ్బంది సౌలభ్యం కోసం డిప్యూటేషన్ చేయడానికి వీలు లేదని, ప్రస్తుతం ఉన్న డిప్యూటేషన్ కేసులను కూడా రివ్యూ చేయాలని కలెక్టర్ డి.ఎం.హెచ్.ఓకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

వైద్య అధికారులుగా ఆసుపత్రి పరిపాలన బాధ్యత కూడా పకడ్బందీగా పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. ఏ.ఎన్.ఎం పని తీరు, ఫీవర్ సర్వే, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ వంటి పలు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ కోరారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంబంధించి రికార్డులను హెచ్.ఎం.ఐ.ఎస్ పోర్టల్ లో సకాలంలో నమోదు చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ అధికారులు వారి పరిధిలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి కాకుండా చూడాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్ పరిధిలో అవసరమైన మేర వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. ప్రతి పీ.హెచ్.సి పరిధిలో లక్ష్యాలు నిర్దేశించుకొని నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. డెంగ్యూ కేసులను తక్కువ చేసి చూపించే అవసరం లేదని, మనం ఎన్ని డెంగ్యూ కేసులు గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందిస్తే అంత బాగా పని చేసినట్లుగా పరిగణిస్తామని కలెక్టర్ తెలిపారు. ఔట్ పేషెంట్ వచ్చే ప్రతి ఫీవర్ కేసు రోగికు తప్పనిసరిగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. డెంగ్యూ నిర్ధారణ జరిగిన కేసులలో చికిత్స అందించడంతో పాటు పరిసర ప్రాంతాల పారిశుధ్య పనులు జరిగేలా చూడాలని అన్నారు.

డెంగ్యూ కేసులను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని, రక్త కణాలు ఎలాఉంటున్నాయో పరిశీలించాలని అన్నారు. మన విధులలో చూపెట్టె చిన్న నిర్లక్ష్యం కారణంగా ఒక కుటుంబం సభ్యులను కోల్పోయే ప్రమాదం ఉంటుందని, అధికారులు సిబ్బంది అంతా అప్రమత్తతో విధులు నిర్వహించాలని అన్నారు. ఖమ్మం జనరల్ ఆసుపత్రికి అధికంగా రోగులు వస్తున్నారంటే క్షేత్ర స్థాయిలో పి.హెచ్.సి. పని తీరు సరిగ్గా ఉండటం లేదని అర్థం వస్తుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. వద్ద అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు 20 శాతం బఫర్ స్టాక్ తో అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. పి.హెచ్.సి. లలో మరమ్మత్తు గురైన సి.బి.పి, ఇతర యంత్రాలను వారం రోజులలో బాగు చేయాలని కలెక్టర్ బయో మెడికల్ ఇంజనీర్ ను ఆదేశించారు.

ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యపెంచేందుకు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో ఒక పి.హెచ్.సి పరిధిలో అత్యధికంగా ప్రభుత్వ ఆసుపత్రుల లో ప్రసవాలు జరిగితే మరో చోట అధికంగా ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవాలు పెరుగుతున్నాయని, దీనికి గల కారణాలను కలెక్టర్ పి.హెచ్.సి. వారిగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం ఉంటే ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రిలోకి వెళ్లరని , ఆ నమ్మకం కలిగేలా మన పని తీరు ఉండాలని అన్నారు. ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ నుంచి ప్రసవం వరకు గర్భిణీ మహిళలను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ లక్ష్యాలను 100 శాతం తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి వైద్య అధికారి ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పై శ్రద్ధ పెట్టాలని, ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని అన్నారు.

స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో జీరో ప్రసవాలు జరగడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రసవాలు చేసేందుకు అవసరమైన అన్ని పరికరాలను, సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం తరుపున సహాకారం అందిస్తామని అన్నారు.అధికంగా ప్రసవాలు జరిగే 5 పి.హెచ్.సి. లను ఎంపిక చేసి వాటిని 24 గంటల పి.హెచ్.సి. గా మార్చేందుకు ప్రపోజల్స్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రపంచంలో డయాబెటిస్ క్యాపిటల్ భారత దేశం ఉందని అన్నారు. ఎన్.సి.డి. సర్వే ను అధికారులు సీరియస్ గా పరిగణించాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వే లో ముందుగానే మధుమేహం, బీపీ లను గుర్తిస్తేఅవసరమైన చికిత్స అందిస్తే క్రిటికల్ కేసులు తగ్గిపోతాయని అన్నారు.

ప్రస్తుతం సబ్ సెంటర్ లో ప్రాథమికంగా టీబీ నిర్ధారణ పరీక్షలు జరగాలని అన్నారు. జిల్లాలో గుర్తించిన వల్నరబుల్ జనాభాకు వ్యాధి లక్షణాలు ఉంటే ఫైనల్ నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. టిబి ముక్త్ భారత్ లక్ష్యం దిశగా పని చేయాలని అన్నారు

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఆస్పత్రి వద్ద అందుబాటులో ఉన్న వ్యాధి నిర్ధారణ పరీక్షా కిట్లు, ఇంకా అవసరమైన కిట్ల వివరాలతో ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్లకు డిప్యూటేషన్ రద్దుచేసి ఒరిజినల్ పోస్టింగ్ ప్రదేశాలు పని చేసేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సి ఈ ఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జెడ్పీ డిప్యూటీ సి ఈ ఓ నాగపద్మజ, ఆసుపత్రి సూపరింటెండెంట్ లు, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలకు ఎంపీ నిధులు మంజూరు

◆ **ఎంపీ ఈటెల రాజేందర్**

◆ **ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభ్యర్థన మేరకు మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ . ఎల్ బి నగర్ జోన్‌లోని కొన్ని ప్రాంతాలకు రోడ్డు మౌలిక సదుపాయాలు మరియు కమ్యూనిటీ స్థలాల పరంగా అత్యవసర జోక్యం అవసరమని మా దృష్టికి వచ్చింది. అందువల్ల, నేను ఈ క్రింది అభివృద్ధి పనులను సి సి రోడ్ల నిర్మాణం అభివృద్ధి పనులకు బలోపేతం అనేక ప్రాంతాలు మెరుగుపరచాల్సిన రోడ్ల పరిస్థితులను ఎదుర్కొంటున్న రవాణా మరియు రాకపోకలలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనిని



పరిష్కరించడానికి, కొత్త సిమెంట్ కాంక్రీట్ (సిసి) రోడ్లు వేయడం మరియు ఉన్న వాటిని అప్‌గ్రేడ్ చేయడం నేను ప్రతిపాదిస్తున్నాను, అందుకు నిధులు మంజూరు చేయించాను ఎంపీ ఈటెల రాజేందర్.

జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఐఏఎస్ కి ఎంపీ లెటర్ మీద చర్లపల్లి డివిజన్ కి చెందిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించడం జరిగింది.



అలాగే జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ (ఐఏఎస్) ని కలిసి కృతజ్ఞత లు తెలియజేయడం జరిగింది. జోనల్ కమిషనర్ కు మంజూరు కాపీ నీ అందజేయడం జరిగింది.త్వరలోనే పనులు మొదలు పెట్టడం జరుగుతుంది అని వారు తెలిపారు.

# నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ కు వినతి కార్పొరేటర్

◆ **ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

◆ **కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్**

**నాచారం, తెలంగాణ ముచ్చట్లు:**

నాచారం డివిజన్ సమస్యల పై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కలిసిన వినతి పత్రం అందజేసిన నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్.

నాచారం డివిజన్ లో ని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు విషయమై చర్చించడం జరిగింది. నూతన వార్డు కార్యాలయానికి లిఫ్ట్ ఏర్పాటు. హిందూ స్మశాన వాటికను వైకుంఠధామముగా తీర్చిదిద్దుట. రైతు బజార్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణము. పి ఎస్ టి కాలనీకి మంజూరైన 20 లక్షల రూపాయల సిమెంటు రోడ్డు పనులు తిరిగి రీవాల్యుయేషన్ చేయాలని. బాబా నగర్ లోని రెడ్డి స్మశాన వాటికలో అభివృద్ధి పనుల విషయమై. పటేల్ కుంట చెరువు సుందరీ కరణ , అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది.

పైన తెలిపిన అన్ని అభివృద్ధి పనులకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడం జరిగింది.



# మండల ఎంపీడీవో భాస్కర్ వినతి పత్రం

**తెలంగాణ ముచ్చట్లు జోగులాంబ గద్వాల జిల్లా**

రాజోలి మండల కేంద్రంలో రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలకు గతంలో అసెంబ్లీ ఎన్నికలు ఎలాగా అయితే ఓటర్ జాబితా ఉందో అలాగనే స్థానిక ఎన్నికల్లో కూడా అదే జాబితా ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని లేకుంటే అలా కాని ఎడల 2009 నాడు పాత రాజోలి గ్రామంలో వరద వచ్చి ఇండ్లన్నీ కూలిపోవడం జరిగింది అప్పట్లో ఉన్న ప్రభుత్వం వెంటనే స్పందిస్తూ కొత్త రాజోలి గ్రామాన్ని దాదాపు 70% వరకు ఇండ్ల నిర్మాణం పూర్తిగా చేపట్టడంతో నది ప్రహారిక ప్రాంతాలకు దగ్గర ఉన్న ఒకటి రెండు మూడు నాలుగు ఐదు వార్డ్కు సంబంధించిన ప్రజలు అత్యధికంగా అనగా 80 శాతం కుటుంబాలు కొత్త రాజోలి గ్రామంలో నివసిస్తున్నారు కాబట్టి కొత్త ఓటరు జాబితా తయారు చేయాలనుకుంటే ఇక్కడ నుండి మొదలు పెట్టడంతో ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదని గ్రామ అధికారులకు మరియు మండల అధికారులకు కోరుతూ గ్రామస్తులంతా కలిసి వినతి పత్రాన్ని అందించడం జరిగింది కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ కృష్ణయ్య మండల ఎంపీఓ ఖాజా సంజీవరెడ్డి కో ఆప్షన్ నిషాక్ శశి కుమార్ తెలుగు రంగన్న తెలుగు రాముడు యువకులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది



# మల్లాపూర్ అభివృద్ధి పనులకు నిధుల విడుదల

◆ **ప్రజల్లో హర్షా తిరేకం**

**నాచారం, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాల అభివృద్ధి కోసం రూ.74 లక్షల నిధులను విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర రెడ్డి సహకారంతో ఈ నిధులు మంజూరైనట్లు సమాచారం.

స్వామి వివేకానంద నగర్ కాలనీ, ఎస్సీ బస్తీ, ఓల్డ్ మల్లాపూర్ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఈ నిధులను కేటాయించారు.

ఈ సందర్భంగా మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ నేత నెమలి అనిల్ కుమార్ నేతృత్వంలో ఎస్సీ బస్తీ నివాసితులు,



కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా సభ్యులు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అభివృద్ధి పనులకు నిధులు విడుదల కావడంపై స్థానిక ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే న్యాయ పరమైన చర్యలు చేపడతాం

◆ **ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**రామంతపూర్, తెలంగాణ ముచ్చట్లు:**

రామంతపూర్ భగయత్ వెంకట సాయి నగర్ కాలనీ బీరప్ప దేవాలయం వెనకాల లైన్ లో సాంక్షన్ అయినటు వంటి బాక్స్ కల్వర్ట్ ను అధికారులను తప్పుదోవ పట్టించి సాంక్షన్ అయినటు వంటి బాక్స్ కల్వర్టు ను వెయ్యకుండా అడ్డుకుంటున్నా రని వెంకట సాయి నగర్ కాలనీవాసులు ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసారు .

ఈ మేరకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎవరు అభివృద్ధిని అడ్డుకుంటే వారిపైనా న్యాయ పరమైన చర్యలు చేపడతామని అన్నారు . ఇప్పటికే రామంతపూర్ భగయత్ కాలనీలకు కోటి రూపాయలు మంజూరు చేయించి డ్రైనేజీ లైన్లు పూర్తి చేయించామని శాంక్షన్ అయినటువంటి బాక్స్ కల్వర్టు



కూడా త్వరలో శంకుస్థాపన చేసి పనులను పూర్తి చేయిస్తాను అని హామీ ఇచ్చారు .

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు , సర్వ సత్తయ్య యాదవ్, గోపాల్, ఆర్ .గోవింద్, ఏ విజయేందర్ రెడ్డి, శంకర్, శ్రీనివాస్ గౌడ్, అశోక్, నవీన్, కీర్తి ,చారి, సయ్యద్, చారి , తదితరులు పాల్గొన్నారు.

# నాగుల పంచమి ప్రత్యేక పూజలు అన్నదాన వితరణ

◆ **రావుల అంజయ్య ను పరామర్శించిన**

◆ **ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**నేరేడ్ మెట్ , తెలంగాణ ముచ్చట్లు:**

నేరేడ్ మేట్ డివిజన్ లో జె .జె.నగర్ కాలనీ లో గల నాగదేవత దేవాలయంలో నాగుల పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు పాల్గొని అన్నదాన వితరణ నిర్వహించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల అంజయ్య అనారోగ్యం ఉన్నారన్న విషయం తెలవగానే వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకున్నారు ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జీకే హనుమంత రావు, మధుసూదన్ రెడ్డి , చిందం శ్రీనివాస్, శివ గౌడ్, మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్, సర్వే నరేష్, శంకర్ రావు , శ్రీనివాస్,రమేష్, నవీన్ రాజ్ , అవినాష్,రాజు, సాయి గౌడ్, సుమన్ గౌడ్, రాజేష్, నరేష్,శోభ, మహిళలు , యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





బుధవారం-30- జూలై 2025

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: పొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## శ్రీ మైసమ్మ దేవాలయ దశమ వార్షికోత్సవ వేడుకలు

- **కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్**

**మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:**

గౌతమ్ నగర్ డివిజన్ లో శ్రీ మైసమ్మ దేవాలయ దశమ వార్షికోత్సవ వేడుకలు ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచనల మేరకు మంగళవారం న్యూ మిర్జాల్ గూడ లోని వెంకటాద్రి నగర్ లో గల శ్రీ మైసమ్మ దేవాలయ దశమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు మేకల రామ్ యాదవ్. ఆలయ కమిటీ అధ్యక్షులు అక్క. దేవరాజన్ ప్రధాన కార్యదర్శి విజయ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ గోదాదేవి సమేత మన్నార్ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలలో

- **తోటకూర వజ్రేష్ యాదవ్**

**మేడ్చల్, తెలంగాణ ముచ్చట్లు:**

ఘట్కేసర్ మండలం ఏదులాబాద్ గ్రామంలో వెలిసిన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడి మరో అవతారమైన గోదాదేవి సమేత శ్రీమన్నార్ రంగనాయక స్వామి కొలువైన గరుడాద్రి క్షేత్రంలో జరిగే బ్రహ్మోత్సవాలలో భాగంగా. నిర్వహించిన రథో ఉత్సవంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక, చింతనను.అలవర్చు కోవాలన్నారు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ భక్తి మార్గం వైపు నడవలన్నారు.ఈ కార్యక్రమంలో,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మాజీ జడ్పీ ఛైర్మెన్ మల్లిపెద్ది శరత్ చంద్ర రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామస్థులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు రక్షించండి

- **మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజావాణికి విజ్ఞప్తి.**

**హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూములను కాపాడాలని హైదరాబాదులోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజావాణికి ఎల్లాపూర్ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రేణిగుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ మాట్లాడుతూ మంగళవారం రోజు హైదరాబాదులోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజావాణికి ఎల్లాపూర్ గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ అంగడి, చేపల ఉత్పత్తి కేంద్రం, చెరువు శిఖం భూములను కబ్జాదారుల నుంచి కాపాడాలని ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ జి.చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేశామని తెలిపారు. వెంటనే స్పందించిన ఇంచార్జ్ హసన్ పర్తి ఎమ్మార్వో కు ఫోన్ చేసి మాట్లాడి ఎల్లాపూర్ గ్రామం లోని ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రభుత్వానికి దక్కవలసిన భూములను కాపాడి అందులో నిరుపేదలకు ఇల్లు నిర్మించాలని ప్రభుత్వానికి సంబంధించిన కార్యాలయాల కోసం భూములను కాపాడాలని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిసోజు రమణాచారి, గోపరాజు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తకోట మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ఆనంద్ ఫంక్షన్ హాల్ లో 14వ వార్డుకు చెందిన బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము సురేష్ కూతురు చిరంజీవి లత సౌభాగ్యవతి కొమ్ము హర్ష శ్రీ పుట్టు చీర కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తకోట మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. మాజీ 11వ వార్డు మున్సిపాలిటీ కౌన్సిలర్ బిజెపి భరత్ భూషణ్ మదనాపురం మాజీ మార్కెట్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి, ఎల్ఐసి కృష్ణ గౌడ్ ,పాల్గొని చిరంజీవి కొమ్ములత సౌభాగ్యవతి కొమ్ము వర్షశ్రీ కు ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులను కలిసి పుట్టు చీర కార్యక్రమం శుభాకాంక్షలు తెలియజేశారు.

## రూ. 59లక్షల వ్యయం తో సి.సి. రోడ్ల పనులు ప్రారంభించినరు

**కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి**

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:**



కాప్రా డివిజన్ లో ఎన్.ఆర్.ఐ కాలనీ లో రూ. 59లక్షల వ్యయం తో అంతర్గత సి. సి. రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించాన. కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి. మాట్లాడుతూ ఎన్. ఆర్.ఐ కాలనీ ఏర్పడి దాదాపు రెండు దశాబ్దాలు గడుస్తున్న నేపథ్యంలో కాలనీ వెంచర్ ఏర్పాటు సమయంలో నిర్మించిన అంతర్గత రోడ్లుగుంతల మయమై కాలనీ వాసులు మరియు పరిసర కాలనీ వాసుల అవస్థలు పడ్డారని, తాను ఈ సమస్యని జిహెచ్ఎంసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రూ. 59లక్షల నిధులు మంజూరు చెయించి, రోడ్డు నిర్మాణపనులు ప్రారంభిస్తున్నానన్నారు. అలాగే ఇటీవల కాలంలో పునరుద్దరించి సుందరికరించి న పార్క్ ను పరిశీలించారు. ప్రథమపురి కాలనీ లో రూ. 32.30లక్షల వ్యయం తో సి సి రోడ్లు నిర్మిచామని, షిరిడీ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం కొరకు రూ.56 లక్షలు మంజురు చేయించామని.

శ్రీసాయిబాబా నగర్ ఆర్ టి సి కాలనీ లో సి సి రోడ్ల నిర్మాణం కొరకు రూ. 48లక్షలు, వినాయక నగర్ కాప్రాలో రూ18.80లక్షలు సి సి రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించామని తెలిపారు.

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి. ఈ నిధులను మంజూరు చేయించి డివిజన్ అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి , కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి.హైటెన్షన్ రోడ్డు లోని నందిని హాస్పిటల్ నుండి కట్టమైసమ్మ గుడి వరకు,

సైనిక్ పురి హెచ్ పి పెట్రోల్ బంక్ నుండి కాప్రా జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రక్కన బొడ్రాయి వరకు, దాబా గార్డెన్ నుండి విద్య భారతి హైస్కూల్ వరకు ప్రధాన రహదారుల నిర్మాణం కొరకు రూ1,78,50,000/(కోటి డెబ్బైఎనిమిది లక్షల యాభై వేలు) ప్రత్యేక నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి దేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి పనులు వేగవంతం గా జరుగుతున్నాయని, డివిజన్ పరిధిలో కాలనీలు, బస్తీల అభివృద్ధి కి తాను నిర్విరామంగా కృషి చేస్తున్నానని, డివిజన్ ప్రజల ఆదరణ, ఆశీస్సులే తాను ప్రజాసేవలో ఉత్తమ నాయకునిగా సేవలందించడానికి ప్రేరణ అని పేర్కొన్నారు.

ఈ సందర్బంగా ఎన్.ఆర్.ఐ కాలనీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు మాట్లాడుతూ కాలనీ ఏర్పడి నాటి రోడ్లు, త్రాగునీరు, పార్క్ అభివృద్ధి వంటి సమస్యలను కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కి విన్నవించిన సందర్బంలో వారు మా కాలనీవాసులకు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి ఒక్కొక్కటిగా అనగా ముందు త్రాగునీటి సదుపాయం కల్పించి త్రాగునీటి సమస్యను పరిష్కరించారు. తర్వాత పార్క్ అభివృద్ధి పరిచి సుందరీకరించి ఆహ్లాదకరమైన పార్క్ ను నిర్మించారు.

రూ. 59లక్షల వ్యయం తో అంతర్గత ప్రధాన రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించి మా ఎన్ ఆర్ ఐ కాలనీ వాసులకు గతంలో తాను ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని అన్నారు. కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి వంటి అరుదైన నాయకులే నేటి సమాజానికి అవసరమని వారికి ఎల్లప్పుడూ తమ మద్దతు ఉంటుందని, కార్పొరేటర్ కి ధన్యవాదములు తెలిపారు.

ఈ కార్యక్రమం లో కాప్రా డివిజన్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు , ఎన్ ఆర్ ఐ కాలనీ, షిరిడీ సాయి కాలనీ, శ్రీ సాయి నగర్ కాలనీ, వినాయక నగర్ కాలనీల రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం

- **మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ,ఏఐవైఎఫ్**

**మేడ్చల్, తెలంగాణ ముచ్చట్లు :**




ప్రజా సమస్యలపై నిత్యం కమ్యూనిస్టులు నిరంతర పోరు సల్పిస్తారని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఘట్కేసర్ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్ పిలుపునిచ్చారు.

ఆగస్టు 1922 వరకు కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారం లో జరగనున్న సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఐ,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘట్కేసర్ లోమహాసభ ల కరపత్రాలను పంచుతూ కూపన్ల ద్వారా విరివిగా విరాళాలను సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, సీపీఐ ఘట్కేసర్ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూ ర్ లో ఆగస్టు 1922 వరకు జరగను న్న సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. మహాసభల జయప్రదానికి కరపత్రాలను పంచుతూ ప్రజలను మమేకం చేయాలని తద్వారా విరివిగా విరాళాలను సేకరించాలని కోరారు.

స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీలేనని వారు స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలం చెందారన్నారు.ఇప్పటికీ నియంతృత్వ పోకడలు, అవినీతి మితిమీరిందని అన్నారు.ధరలను నియంత్రించడంలో కేంద్రం ఘోరంగా విఫలమైందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉపన్యాసాలు ఇస్తున్నారే కానీ కొత్త ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. గవర్నర్ ల వ్యవస్థ తో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు.

స్వతంత్ర వ్యవస్థలను కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకుని రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్క కార్యకర్త , నాయకులు పోటీ పడి పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్, సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు కల్లూరు జయచంద్ర, ఏఐవైఎఫ్ ఘట్కేసర్ మండల కార్యదర్శి సంపంగి శివ తదితరులు పాల్గొన్నారు.

## మీ కష్టార్జితం ఎక్కడికి పోదు...

- **మీ శ్రమకు తగిన ఫలితం ఉంటుంది**
- **డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**




గురుకుల విద్యాలయాల్లో ఏసీటీ (అసిస్టెంట్ కేర్ టేకర్) గా నియమించబడి, తక్కువ వేతనంతో ఎక్కువ కష్టపడి పేద విద్యార్థుల ఆరోగ్యం, ఉత్తమ ఫలితాలకు కారకులైన మీ మీ కష్టార్జితం ఎక్కడికి పోదు రాబోయే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించేందుకు శక్తి వంచన లేకుండా పని చేస్తానని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ గురుకుల సెక్రటరీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు. గత 15 సంవత్సరాలుగా గురుకుల విద్యాలయాల్లో ఏసిటీలుగా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 280 మందిని ఎటువంటి నోటీసు లేకుండా నిర్ధాక్షిణ్యంగా తొలగించి మా కుటుంబాలను రోడ్డు మీద పడేశారని, నాడు పూర్వ విద్యార్థులుగా, విద్యావంతులుగా మమ్ములను గుర్తించి ఉపాధి చూపి, పేద విద్యార్థుల ఉన్నతికి పాటుపడే విధంగా అవకాశం కల్పించిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను సోమవారం హైదరాబాద్ లో ఏసిటీ ల రాష్ట్ర కమిటీ బృందం కలిసి తమ గోడును వెల్లబోసుకుంది. ఈ సందర్బంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తానని, కనీసం విద్యాశాఖ మంత్రిని కూడా నియమించకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటుందని దుయ్యబట్టారు. ప్రభుత్వ విద్యాలయాలు, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ను విస్మరించారని, ఉత్తమ ఫలితాలతో దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గురుకుల విద్యాలయాలను భ్రష్టు పట్టించేందుకు విద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, కొంతమంది ఔట్సోర్సింగ్ సిబ్బంది, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15 ఏండ్లుగా పనిచేస్తున్న 280 మంది ఎసిటీలను నిర్ధాక్షిణ్యంగా తొలగించి వారి కుటుంబాలను రోడ్డున పడేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ విద్యాలయాలను మెరుగుపరచకుండా, పేద విద్యార్థులు చదువుకునేందుకు నిధులు కేటాయించకుండా కమిషన్ల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ పేర్లను వాడుకోవడం దుర్మార్గమన్నారు. పేద విద్యార్థుల చదువుకు, విద్యాలయాల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది కి జీతాలు ఇవ్వలేమంటూ తొలగిస్తున్నారని, అభివృద్ధి పేరుతో రోడ్లు, శంకుస్థాపనలకు వందల కోట్లు ఎలా ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. పేదల ఓట్లతో అధికారంలోకి వచ్చి వారినే మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఏసిటీ ల కష్టార్జితానికి తగ్గట్టుగా రాబోయే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు 100శాతం సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఏసిటీల కష్టాన్ని కనీసం గుర్తించగలిగితే వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎసిటీలను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 'అసిస్టెంట్ కేర్ టేకర్' రాష్ట్ర అధ్యక్షులు పరణాందుల జయేందర్, ఉపాధ్యక్షులు బి కర్ణాకర్, కోశాధికారి బోటుక రాజు, నాయకులు రజిని, గిరిజ, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

చింతకాని మండల పరిధిలోని నేరడ గ్రామానికి చెందిన షేక్ యాకుపాషా అనారోగ్య సమస్యతో బాధపడుతూ ప్రవేట్ హాస్పటల్లో చికిత్స అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవడంతో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో మంజూరైన 27 వేల రూపాయలు విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం మండల సీనియర్ నాయకులు షేక్ అఫ్జల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వనం చిన్నప్ప నేరడ గ్రామ కాంగ్రెస్ నాయకులు షేక్ సుభాని గ్రామ మాజీ సర్పంచ్ గొర్రె ముచ్చు ఈశ్వరమ్మ చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్ షర్ఫుద్దీన్ బూత్ కన్వీనర్ పులిపాటి నాగరాజు పులిపాటి శ్రీను షేక్ నజీర్ తదితరులు పాల్గొనడం జరిగింది.








# పోగొట్టుకున్న 28 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత...

- ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 2360మొబైల్ ఫోన్లను రికవరీ...
- వివరాలు వెల్లడించిన అడిషనల్ డీసీపీ లా& ఆర్డర్

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

పోగొట్టుకున్న28 మొబైల్ ఫోన్లను (సీఈఐఆర్) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు తెలిపారు.




పోగొట్టుకున్న/చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను బాధితులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో యజమానులకు అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా అప్పగించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ...సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు ఎనిమిది లక్షల విలువ గల 28 ఫోన్లను ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు.

ఒక్కొక్క మొబైల్ ఫోన్ యాబై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే మొబైల్ ఫోన్లు7121 పోగొట్టుకున్నట్లు సీఈఐఆర్ పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 2360 ఫోన్ల ట్రాక్ ను గుర్తించి మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు.

ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న...నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు.

సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ ఎస్సై సత్యనారాయణ, టెక్నికల్ బృందాన్ని ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అభినందించారు.

# స్నేహం అంటే ప్రాణం

- చిన్ననాటి మిత్రుని ఇంటికి డిప్యూటీ సీఎం ..

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

స్నేహమంటే ప్రాణమిచ్చే మనిషి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అని మరోసారి రుజువయింది. మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గ పర్యటన క్రమంలో యాలాల మండలము జుంటుపల్లి గ్రామంలోని డాక్టర్ రవీందర్ రెడ్డి కుటుంబంతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తన వెంట ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లందరినీ కొద్దిసేపు పక్కన పెట్టి చిన్ననాటి మిత్రుని కుటుంబ సభ్యులందరితో ప్రశాంతంగా గడిపారు.

కుటుంబ సభ్యుల యోగక్షేమాలు పేరు పేరునా ఆరా తీశారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగినప్పటికీ చిన్ననాటి బంధాన్ని గుర్తుచేసుకొని మరి ఇంటికి రావడమే కాదు ప్రజా ప్రతినిధులు అందరినీ పక్కనపెట్టి ప్రత్యేకంగా సమయం కేటాయించి యోగక్షేమాలు ఆరా తీయడం తో డాక్టర్ రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యుల కళ్లలో ఆనంద భాష్పాలు కనిపించాయి. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రవీందర్ రెడ్డి ఇంట్లోని ప్రతి గదిని పరిశీలించి చదువుకున్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. డాక్టర్ రవీందర్ రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్థానిక సీతారామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులు డిప్యూటీ సీఎం వివరించగా ఆయన వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.







# వనమహోత్సవంలో ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

భావితరాలకు పచ్చదనం ఇచ్చే మొక్కలు పెంచే వన మహోత్సవం కార్యక్రమం విజయవంతానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

రఘునాథపాలెం మండలం జింకల తండా గుట్ట వద్ద వన మహోత్సవం వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుకోసం మేగా బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి అనువైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. గుర్తించిన స్థలంను ఎర్రమట్టితో చదునుచేసి మంత్రులతో విఐపి మెగా ప్లాంటేషన్ లో మొక్కలు నాటే కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వన మహోత్సవం క్రింద బ్లాక్ ప్లాంటేషన్ కొరకు జిల్లాలో గుర్తించిన స్థలాల లెవెలింగ్, గుంతల తవ్వకం పనులు, అవసరమైన మొక్కలు, మంత్రివర్యులచే మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను ప్రణాళికా ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నర్సరీ లో అందుబాటులో ఎన్ని ఎత్తైన మొక్కలు ఉన్నాయి, బయట నుంచి ఎన్ని తెప్పించుకోవాలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కోసం గుర్తించిన స్థలాలలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలని అన్నారు. నాటిన మొక్కలకు రెగ్యులర్ గా నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, రఘునాథ పాలెం తహసీల్దార్ శ్వేత, ఎంపీడివో, అటవీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# 4000 టన్నుల బొగ్గు మాయం..

- వర్షాల వల్ల అలా జరిగి ఉంటుందన్న మంత్రి



షిల్లాంగ్: మేఘాలయాలో సుమారు నాలుగు వేల టన్నుల బొగ్గు అదృశ్యమైంది. ఆ నల్ల బంగారం మాయం కావడం పట్ల రాష్ట్ర సర్కారుపై హైకోర్టు సీరియస్ అయ్యింది. బొగ్గు ఎక్కడికెళ్లిందో చెప్పాలని కోర్టు నిలదీసింది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రానికి చెందిన ఎక్సైజ్ శాఖ మంత్రి కిర్మెన్ షిల్లా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బహుశా వర్షాలు, వరదల వల్ల ఆ బొగ్గు కొట్టుకుపోయి ఉంటుందని ఆయన అన్నారు. జోరు వానల వల్ల బొగ్గు మాయమై ఉంటుందన్నారు. రాజాజూ, డెంగన్‌గాన్ గ్రామాల్లో ఉన్న బొగ్గు నిల్వల నుంచి సుమారు 4 వేల టన్నుల బొగ్గు కనిపించకుండాపోయింది. ఆ కేసులో అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బొగ్గు మాయం గురించి అడిగిన సమయంలో మంత్రి మాట్లాడుతూ.. మేఘాలయాలో అత్యధిక వర్షపాతం కురుస్తుందని, మీకు ఈ విషయం తెలియదని, ఆ వానల వల్ల బొగ్గు కొట్టుకుపోయే ఛాన్సు ఉందని అన్నారు. బొగ్గు ఎలా అదృశ్యమైందో చెప్పడం తన ఉద్దేశం కాదు అని, సహజ పద్ధతిలో ఆ బొగ్గు మాయమైందా లేక అక్రమ విధానాల వల్ల అది పోయిందా అన్న విషయాన్ని తేల్చలేకపోతున్నట్లు ఆయన చెప్పారు. మేఘాలయాలో 2014 నుంచి బొగ్గు మైనింగ్‌ను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆపేసింది. పర్యావరణ కారణాలు, అసురక్షిత పద్ధతుల వల్ల బొగ్గు తొవ్వకాలను నిలిపివేశారు. మేఘాలయాలో అక్రమ రీతిలో మైనింగ్ జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయినా ఈ ఏడాది ఆరంభంలో ఈస్ట్ జైంతియా కొండల్లో బొగ్గు మైనింగ్‌ను ప్రారంభించారు. ఒకవేళ బొగ్గు మాయమైనా.. అది బ్రతకడం కోసమైతే అక్రమంగా జరిగి ఉంటుందేమో అని, లేదంటే ఆ బొగ్గును ఎవరు తీసుకెళ్తారని మంత్రి అన్నారు.





# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు వేగవంతం చేయాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా అధికారులు సహకరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ గ్రామంలో జిల్లా కలెక్టర్, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను మంగళవారం తనిఖీ చేశారు. ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సత్వరమే ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్ధిదారులను కలిసి, వారికి ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారును కలెక్టర్ ఆదేశించారు. ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంట వెంటనే డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలని, మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. శ్రావణ మాసంలో పెండింగ్ ఇండ్ల మార్కింగ్ పనులు కూడా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా మండల స్థాయి కమిటీ పని చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యే విధంగా అధికారులు లబ్ధిదారులతో చర్చలు జరపాలని కలెక్టర్ తెలిపారు. నగదు సమస్య ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు కార్యచరణ చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరఫు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, మన దగ్గర పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఇవో దీక్షా రైనా, రఘునాథపాలెం తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లుకోసం 72 గంటల నిరాహారదీక్ష

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉద్యోగ రంగాల్లో 42% రిజర్వేషన్ల సాధన కోసం 72 గంటలపాటు నిరాహార దీక్ష చేస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం యునైటెడ్ పులే ఫ్రంట్ (యూపీఎఫ్), బీసీ సంఘాల నాయకులతో కలిసి ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆగస్టు 4న ఉదయం 11 నుంచి ఏడో తేదీ ఉదయం 11 గంటల వరకు ఇందిరా పార్క్‌లోని ధర్నా చౌక్‌లో నిరాహార దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ చేసిన పోరాటాలతోనే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్‌లో బీసీల కోసం రెండు బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించిందని గుర్తుచేశారు. 'గతంలో కాంగ్రెస్ పార్టీ దిల్లీలో నిర్వహించిన ధర్నాను ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీయే పట్టించుకోలేదు. ఇప్పుడూ దిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్తామని చెప్పకుండా పార్టీపరంగా ధర్నా చేస్తామని చెప్పడం బీసీలను వంచించడమే. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలపకపోతే, రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన సవరణ బిల్లుకు గవర్నర్ ఆమోదముద్ర వేయకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు న్యాయపోరాటం చేయలేదు' అని కవిత ప్రశ్నించారు. సమావేశంలో యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్, కోఆర్డినేటర్ ఆలకుంట హరి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేయడానికి ముహూర్తం కావాలా ఏంటి?

న్యూఢిల్లీ , (తెలంగాణ ముచ్చట్లు)

రాహుల్ గాంధీకి ప్రధాని మోదీ కౌంటర్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపుతో భారత్‌పాక్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ ఇతర ఎంపీలు చేస్తున్న వ్యాఖ్యలపై ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌ను ఆపమని ఏ ప్రపంచాది నేతలు చెప్పలేదని స్పష్టం చేశారు. మంగళవారం లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై కొనసాగుతున్న చర్చలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో జరుగుతున్న చర్చపై మోదీ మాట్లాడుతూ.. ఈ వర్షాకాల సమావేశాలు భారత్ విజయోత్సవానికి నిదర్శనం. ఆపరేషన్ సిందూర్ విజయానికి ప్రతీకగా విజయ్ ఉత్సవ్. మన సైనికులు ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపారు. ఆపరేషన్ సిందూర్‌ను దేశం మొత్తం విజయోత్సవాలు చేసుకుంటోంది. ఉగ్రస్థావరాలను మనసైన్యం నేలమట్టం చేసింది.140కోట్ల మంది భారతీయులు నాపై నమ్మకం ఉంచారు. సైన్యం వెనుక దేశ ఉంది. మతం కోణంలో పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. శత్రువుకు ఊహకు అందని విధంగా శిక్ష విధించాం. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం.



**పాక్ బిత్తర పోయింది**

'పహల్గాం ఉగ్రదాడికి ప్రతీ కారం తీర్చుకుంటామని చెప్పాం.. చేసి చూపించాం. పాక్‌లోకి చొచ్చుకెళ్లి ఉగ్రస్థావరాల్ని ధ్వంసం చేశాం. పాక్‌లోని ఉగ్రవాదుల హెడ్ క్వార్టర్స్‌ను కూల్చేశాం. కలుగులో దాక్కున్న ముష్కరులకు పొగపెట్టిమరీ మట్టిలో కలిపాం. పథకం ప్రకారం ఆపరేషన్ సిందూర్. భారత్ ప్రతీకార చర్యలను చూసి పాక్ బిత్తర పోయింది. ఆపరేషన్ సిందూర్ ముందు పాక్ తేలిపోయింది.ఆపరేషన్ సిందూర్ ముందుకు బ్లాక్ మెయిల్స్ పనిచేయవని చూపించాం' అని స్పష్టం చేశారు.

**కాంగ్రెస్‌కు హెడ్‌లైనే గతి**

56 ఇంచ్‌ల చెస్ట్ ప్రధాని ఎక్కడా అంటూ కాంగ్రెస్ నాపై విమర్శలు చేసింది. పహల్గాం ఉగ్రదాడి విషయంలో కాంగ్రెస్ రాజకీయాలు చేసింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత కాంగ్రెస్ నన్ను విమర్శించడమే పనిగా పెట్టుకుంది. ప్రపంచం మొత్తం కాంగ్రెస్‌ను కాదు.. దేశాన్ని సపోర్ట్ చేసింది. కాంగ్రెస్ హెడ్‌లైన్స్‌లో ఉండొచ్చు కానీ.. ప్రజల హృదయాల్లో నిలవలేదు.

**మాస్టర్ మైండ్‌కు నిద్ర కరువైంది**

ఉగ్రవాదానికి ఊతం ఇస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పాక్‌కు బదులిచ్చాం. మనం చేసిన దాడులనుంచి పాక్ ఎయిర్ బేస్‌లు ఇంకా కోలుకోలేదు. ఆపరేషన్ సిందూర్‌లో మన ఎయిర్‌ఫోర్స్ 100శాతం విజయం సాధించాయి. సిందూ నుంచి సిందూర్ వరకు పరాక్రమాన్ని ప్రదర్శించాం. ఆపరేషన్ సిందూర్ తర్వాత మాస్టర్ మైండ్‌కు నిద్ర కరువైంది.

**పాక్ ప్రాధేయపడింది**

ఉగ్రవాదులతో పాకిస్తాన్ బంధం బహిరంగ రహస్యమే. ఉగ్రవాదాన్ని అణిచి వేయడమే భారత్ లక్ష్యం. మన మిస్సైల్స్ పాక్ మూల మూలల్లోకి చొచ్చుకుని వెళ్లాయి. మనం ఆపరేషన్ సిందూర్‌తో స్పందిస్తామని పాక్ కలలో కూడా ఊహించలేదు. ఆపరేషన్ సిందూర్‌తో సైనికులు పాక్ ఉగ్రవాదుల్ని చీల్చి చెండాడారు. ఇక చాలు అంటూ డీజీఎంవో సమావేశంలో పాక్ ప్రాధేయపడింది. మన దాడులతో పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. దయచేసి ఇంక దాడులు ఆపండి అంటూ ప్రాధేయపడింది.







## ఢిల్లీలో భారీ వర్షం.. జలమయమైన రోడ్లు

రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇవాళ ఉదయం దేశరాజధాని ఢిల్లీలో వర్షం దంచికొట్టింది. ఈ వర్షానికి అనేక ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. రోడ్లపైన భారీగా వర్షపు నీరు వచ్చి చేరింది. దీంతో ఉదయం కార్యాలయాలు, పాఠశాలలకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం కురిసిన వర్షానికి విమాన రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడిరది. దీంతో ఇండిగో, ఎయిర్ ఇండియా సహా పలు విమానయాన సంస్థలు ప్రయాణికులకు కీలక సూచనలు చేశాయి. మరోవైపు ఢిల్లీలోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆగస్టు 3 వరకూ వచ్చే ఏడు రోజుల పాటూ దేశ రాజధానిలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఢిల్లీతో పాటు ఉత్తరప్రదేశ్, బీహార్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ సహా అనేక రాష్ట్రాల్లో నేడు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## జమ్ముకశ్మీర్‌లో కొనసాగుతున్న ఆపరేషన్ మహదేవ్...

`ఇప్పటికే ముగ్గురు ఉగ్రవాదులు హతం

జమ్ముకాశ్మీర్‌లో ఆపరేషన్ మహదేవ్ కొనసాగుతోంది. పహల్గామ్ దాడి ఉగ్రవాదులే లక్ష్యంగా ఆపరేషన్ మహదేవ్ చేపట్టారు. ఇప్పటికే ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. పహల్గామ్ ఉగ్రదాడికి కుట్ర పన్నిన సులేమాన్ అలియాస్ ఆసిఫ్, గత ఏడాది సోనామార్గ్ టన్నెల్ పేల్చివేత కుట్రలో పాల్గొన్న జిబ్రాన్, ఉగ్రవాది హమ్జా అఫ్గానీ హతమయ్యారు. హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు శాటిలైట్ ఫోన్ ఉపయోగించడంతో వెంటనే పారాకమాండోలు అప్రమత్తం అయ్యారు. ఉగ్రవాదుల నుంచి ఒక 4 కార్బైన్ రైఫిల్, ఇతర ఆయుధాలను భద్రతాదళాలు స్వాధీనం చేసుకున్నాయి. మరికొంతమంది ఉగ్రవాదులు ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారంతో బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్ర దాడి ఘటనకు సులేమాన్ సూత్రధారి అని భద్రతా దళాలు భావిస్తున్నాయి. గతంలో పాకిస్థాన్ సైన్యంలో సులేమాన్ పని చేసినట్లు గుర్తించారు. ఆ తర్వాత లష్కరే తోయిబా కోసం సులేమాన్ పనిచేస్తున్నట్లు సమాచారం. ఓ వైపు పార్లమెంట్‌లో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరుగుతున్న వేళ పహల్గామ్ ఉగ్రదాడికి కుట్ర పన్నిన ఆసిఫ్ ఎన్‌కౌంటర్ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఘటన తరువాత శ్రీనగర్‌లో హైఅలర్ట్ ప్రకటించారు. హర్వాన్‌లద్వాస్ ప్రాంతంలో మరికొంతమంది ఉగ్రవాదులు నక్కినట్టు అనుమానిస్తున్నారు. ఉగ్రవాదుల ఏరివేతకు భద్రత బలగాలు కూంబింగ్‌ను కొనసాగిస్తున్నాయి. పహల్గామ్ దాడిలో 26 మంది టూరిస్టులను కాల్చిచంపారు ఉగ్రవాదులు. ఉగ్రవాద సంస్థకు చెందిన ఉగ్రవాదులు పహల్గామ్‌లో మారణహోమానికి పాల్పడ్డారు.





## ఓ వైద్యుడి నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైపోయింది

◆ **తీవ్ర రక్తస్రావంతో వ్యక్తి మృతి**

ఉత్తరప్రదేశ్ మీరఠ్‌లో విషాద ఘటన చోటు చేసుకుంది. ఓ వైద్యుడి నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైపోయింది. సమయానికి వైద్యం అందకపోవడంతో తీవ్ర రక్తస్రావంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు వివరాల్లోకి వెళితే.. సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సునీల్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని కుటుంబ సభ్యులు లాలా లజపతిరాయ్ మెమోరియల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే, ఆ సమయంలో విధుల్లో ఉన్న జూనియర్ డాక్టర్ వైద్యం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. ఏసీ వేసుకొని నిద్రపోయాడు. బాధితులు ఎంత వేడుకున్నా నిద్రలేవలేదు. దీంతో రాత్రంతా సునీల్ ఎమర్జెన్సీ వార్డులోని స్ట్రెచర్‌పైనే రక్తస్రావంతో అల్లాడిపోయాడు. చివరికి ప్రాణాలు కోల్పోయాడు. వైద్యుడు ఏసీ ముందు టేబుల్ మీద కాలు పెట్టుకుని నిద్రిస్తున్న వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. అతడి సమీపంలోనే సునీల్ స్ట్రెచర్‌పై నొప్పిని తట్టుకోలేక అల్లాడుతూ కనిపించాడు. ఇవాళ ఉదయం 7 గంటల సమయంలో అతడు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. ఈ ఘటనపై లాలా లజపతిరాయ్ మెమోరియల్ మెడికల్ కాలేజీ ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆ జూనియర్ రెసిడెంట్ డాక్టర్ భూపేశ్ కుమార్ రాయ్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయడానికి ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసినట్లు మెడికల్ కాలేజీ అధికారులు వెల్లడిరచారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

## నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు కాలేదు.. కేంద్రం క్లారిటీ..

కేరళ నర్సు నిమిష ప్రియ కేసు క్షణానికో మలుపు తిరుగుతోంది. యెమెన్ ప్రభుత్వం నిమిష ఉరిశిక్ష రద్దుకు అంగీకరించిందని.. ఆమెకు ఊరట లభించినట్లేన వార్తలు చక్కర్లు కొడుతున్న వేళ.. కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఇవన్నీ అవాస్తవమని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. కాగా, భారత గ్రాండ్ ముఫ్తీ, సున్నీ లీడర్ కాంతపురం ఏపీ అబూబకర్ కార్యాలయం నిమిష ఉరిశిక్ష రద్దయినట్లు ప్రకటనను విడుదల చేసింది. యెమెన్ అత్యున్నత స్థాయి అధికారులతో జరిగిన సమావేశంలో పలువురు మత పండితులు జరిపిన చర్చలు ఫలించినట్లు ప్రకటనలో పేర్కొంది. నిమిష ప్రియ మరణశిక్ష రద్దయినట్లు విస్తృతంగా ప్రచారమవుతున్న నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ స్పందించింది. ఈ వార్తలు పూర్తిగా అవాస్తవమని తోసిపుచ్చింది. కేరళ నర్సు ఉరిశిక్షను రద్దుపై యెమెన్ ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక సమాచారం అందలేదని స్పష్టం చేసింది. కాగా, యెమెన్ పౌరుడి హత్య కేసులో జులై 16నే నిమిషకు



ఉరిశిక్ష అమలు కావాల్సి ఉండగా.. ప్రభుత్వ అధికారులు, మత పెద్దల జోక్యంతో వాయిదా పడిరది. ఆమె విడుదల కోసం ఇప్పటికీ బాధిత కుటుంబం, యెమెన్ అధికారులతో చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. కానీ, మృతుడు తలాల్ అబ్దో మెహదీ కుటుంబం బ్లడ్ మనీకి అంగీకరించే ప్రసక్తే లేదని తేల్చి చెపుతోంది. దీంతో, ఇక ముమ్ముందు నిమిష కేసు ఎలాంటి మలుపు తీసుకుంటుందోననే ఆసక్తి నెలకొంది.

## పహల్గామ్ ఉగ్రవాదులను మట్టిలో కలిపేశాం...

**లోక్‌సభలో విపక్షాలపై అమిత్‌షా విసుర్లు**

పహల్గామ్‌లో పర్యాటకులను హత్య చేసిన ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా లోక్‌సభలో ప్రకటించారు. ఆపరేషన్ సింధూర్‌పై లోక్‌సభలో చర్చ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. టూరిస్టులను ఉగ్రవాదులు కిరాతకంగా హత్యచేశాని అన్నారు అమిత్ షా. కుటుంబాల ముందే పర్యాటకుల్ని దారుణంగా చంపారు. మతం పేరు అడిగి మరీ చంపడం దారుణం అన్న అమిత్ షా%ా% పహల్గామ్ ప్రతీకారాన్ని ధృవీకరించారు. ఆపరేషన్ మహాదేవ్‌లో భాగంగా ముగ్గురు ఉగ్రవాదులను బద్రతా బలగాలు మట్టుబట్టాయని స్పష్టం చేశారు. ఈనెల 22న సెన్సార్ల ద్వారా ఉగ్రవాదుల కదలికల్ని గుర్తించారు. బైసరన్, లిడ్వస్‌లో ఒకే రకమైన ఆయుధాలను ఉగ్రవాదులు వాడినట్లు భద్రతా దళాలు గుర్తించినట్లు అమిత్‌షా తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్ర శిబిరాలను మట్టిలో కలిపేసి ప్రతీకారం తీర్చుకున్నామని అమిత్‌షా వెల్లడిరచారు. ఉగ్రదాడి జరిగిన రోజునే జమ్ము భద్రతపై సమీక్షించానని చెప్పారు. పహల్గామ్ దాడి ఉగ్రవాదులను హతమార్చిన ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, జమ్ము పోలీసులకు అభినందనలు తెలిపారు అమిత్‌షా. ఈ నెల 22న శాటిలైట్ ఫోన్ సిగ్నల్ ద్వారా గ్రవాదుల ఆచూకీ తెలిసింది. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చినవారిని కూడా అరెస్ట్ చేశామన్నారు హోంమంత్రి అమిత్‌షా. ఉగ్రవాదులను అంతమొందించామని చెప్పగానే విపక్షాలు ఆనందం వ్యక్తం చేస్తాయనుకున్నా. కానీ, కానీ విపక్షాలు సందేహాలు వ్యక్తం చేస్తున్నాయని అమిత్‌షా విమర్శించారు. ఉగ్రవాదులు చనిపోయారన్న సంతోషం కూడా విపక్షాలకు లేదని అమిత్ షా ఆరోపించారు.



## పాక్ దాడుల్లో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు రాహుల్ గాంధీ ఆర్థిక సాయం



పహల్గాం దాడి తరువాత జరిగిన భారత్, పాక్ ఘర్షణల్లో తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయిన కశ్మీర్ చిన్నారుల బాధ్యతలను రాహుల్ గాంధీ స్వీకరించారు. కుటుంబపెద్దను కోల్పోయిన చిన్నారులకూ రాహుల్ అండగా నిలవనున్నారు. ఈ క్రమంలో పూంచ్‌లో 22 మంది బాధిత చిన్నారుల చదువులకయ్యే ఖర్చును రాహుల్ గాంధీ భరిస్తారని కశ్మీర్ కాంగ్రెస్ చీఫ్ తారీఖ్ హమీద్ కారా తెలిపారు. ఈ చిన్నారులు పట్టభద్రులయ్యే వరకూ సాయం అందుతుందని తారీఖ్ హమీద్ కారా తెలిపారు. తొలి విడత నిధులు బుధవారం విడుదల చేస్తామని చెప్పారు. మే నెలలో రాహుల్ గాంధీ పూంచ్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పాక్ దాడుల్లో బాధితులైన చిన్నారుల జాబితాను సిద్ధం చేయాలని స్థానిక నాయకులను కోరారు. ఆ తరువాత బాధిత చిన్నారుల తుది జాబితా ప్రభుత్వ రికార్డులతో సరి చూసుకున్నాక సిద్ధమైంది. పూంచ్ పర్యటన సందర్భంగా రాహుల్ గాంధీ క్రైస్ట్ పబ్లిక్ స్కూల్‌ను సందర్శించారు. పాక్ దాడుల్లో స్కూలుకు చెందిన 12 మంది చిన్నారులు మరణించడంపై విచారం వ్యక్తం చేశారు. పాక్ దాడులతో తీవ్రంగా ప్రభావితమైన ప్రాంతాల్లో పూంచ్ టౌన్ ఒకటి. ఇదిలా ఉంటే నిన్న పార్లమెంటులో పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌పై వాడీవేడీ చర్చ జరిగింది. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ భారత వాయుసేన పలు పాక్ స్థావరా లను ధ్వంసం చేసిందని అన్నారు. చివరకు పాక్ దిగొచ్చి కాల్పుల విరమణను ప్రతిపాదించిందని అన్నారు. ఇక చాలు ఆపేద్దాం అని వారు ప్రకటించారని అన్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ తన సీటులోంచి లేచి.. మీరెందుకు ఆగిపోయారు అని మంత్రిని నిలదీసే ప్రయత్నం చేశారు. దీనికి మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ.. రాహుల్ గాంధీకి ప్రశ్నలు అడిగే హక్కు ఉన్నా ముందు తను చెప్పేది వినాలని అన్నారు. ఈ క్రమంలో ప్రతి పక్ష, ప్రభుత్వ పక్ష ఎంపీల నినాదాలతో సభ హోరెత్తింది.

## బీహార్ ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా పిటీషన్లు..

◆ **ఆగస్టు 12, 13 తేదీల్లో సుప్రీం విచారణ**

న్యూఢిల్లీ:

బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటీషన్లపై ఆగస్టు 12,13 తేదీల్లో సుప్రీంకోర్ట విచారణ చేపట్టనున్నది. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఇటీవల ఓటర్ల జాబితాను సవరించారు. ఆ రాష్ట్రంలో ఉన్న సుమారు 65 లక్షల ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. ఆ ఓటర్లు బహుశా మరణించి ఉంటారని, లేదా మరో ప్రాంతానికి పర్మనెంట్‌గా మారి ఉంటారని ఎన్నికల సంఘం పేర్కొన్నది. అయితే ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఈసీ అసలైన ఓటర్లను తొలగిస్తున్నట్లు సుప్రీంలో పిటీషన్లు దాఖలయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ పిటీషన్లపై ఆగస్టు 12, 13 తేదీల్లో విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడిరచింది.





# చియాగింజలు తినేటప్పుడు ఈ తప్పులు చేస్తున్నారా..?

చియా గింజలు పోషకాల గని అని అందరికీ తెలుసు. వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, చియా గింజలను సరైన పద్ధతిలో తీసుకోకపోతే కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. చియా గింజలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వాటిలో ఫైబర్, ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు, ప్రోటీన్, యాంటీఆక్సిడెంట్లు వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. కానీ, వాటిని తప్పుగా తింటే, అవి ప్రయోజనానికి బదులుగా హాని కలిగిస్తాయి. చియా గింజలను తినేటప్పుడు చాలా మంది కొన్ని సాధారణ తప్పులు చేస్తారు. ఇవి జీర్ణక్రియను చెడగొట్టవచ్చు లేదా గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను కలిగిస్తాయి. చాలా మంది చియా గింజలను నానబెట్టకుండా తింటారు. ఇది పెద్ద తప్పు. చియా గింజలు నీటిని పీల్చుకుంటాయి. ఎండబెట్టి తింటే, అవి గొంతు లేదా కడుపులో ఉబ్బుతాయి. దీనివల్ల ఉక్కిరిబిక్కిరి లేదా కడుపు నొప్పి వస్తుంది. కాబట్టి చియా గింజలను నీరు, పాలు లేదా ఏదైనా రసంలో 30 నిమిషాలు నానబెట్టిన తర్వాత తినండి. ఇది వాటిని జెల్ లాగా, జీర్ణం కావడానికి కూడా సులభం చేస్తుంది. ఆరోగ్యకరం కావచ్చు, కానీ ఒకేసారి ఎక్కువగా తినడం హానికరం. వాటిలో చాలా ఫైబర్ ఉంటుంది. ఇది శరీరానికి అలవాటుపడకపోతే, మలబద్ధకం, గ్యాస్, అపానవాయువు వంటి సమస్యలను కలిగిస్తుంది. ప్రారంభంలో 1 టీస్పూన్‌తో ప్రారంభించి క్రమంగా రోజుకు 1 నుంచి 2 టేబుల్‌స్పూన్‌లకు పెంచండి. దానితో పాటు పుష్కలంగా నీరు తాగాలి. చాలా మంది చియా విత్తనాలను సలాడ్ లేదా బ్రెడ్ మీద చల్లుకుని తింటారు. కానీ శరీరం వాటిని సరిగ్గా జీర్ణం చేసుకోలేకపోవడం, పోషకాలు అందకపోవడం వల్ల వాటిని నానబెట్టకుండా లేదా నమలకుండా తినడం సరైనది కాదు. సరైన మార్గం ఏమిటంటే, వాటిని ఎల్లప్పుడూ తడిగా ఉన్న ఏదైనా పదార్థంలో (పెరుగు, గంజి, మిల్క్ షేక్ వంటివి) కలిపి తినడం లేదా బాగా నమిలిన తర్వాత తినడం మంచిది.

## ఈ మూడు తింటే గుండె 100 ఏళ్లు సేఫ్..?



గుండె జబ్బులను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి ఈ మూడు కూరగాయలను మీ ఆహారంలో చేర్చుకోండి. చిన్న చిన్న ఆరోగ్యకరమైన అలవాట్లు పెద్ద మార్పును తీసుకొస్తాయి. ఈ మూడు కూరగాయలు ఏమిటి..? వాటి ప్రయోజనాలు ఎలా ఉంటాయి? ఈ మధ్య కాలంలో గుండె జబ్బులు కలవరపెడుతున్నాయి. వయసుతో సంబంధం లేకుండా ఇది అందరినీ కబళిస్తుంది. 20ఏళ్ల యువకుడు కూడా గుండెపోటుతో మరణించడం ఆందోళన కలిగిస్తుంది. ముఖ్యంగా గుండె ధమనులలో అడ్డంకులు ఏర్పడటం గుండెపోటు వస్తుంది. దీనికి ప్రధాన కారణం అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు, పెరుగుతున్న ఒత్తిడి. కానీ సరైన సమయంలో కొన్ని అవసరమైన మార్పులు చేస్తే, ఈ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గించవచ్చు. వెల్లుల్లి, బ్రోకలీ, పాలకూర వంటి కొన్ని సహజ కూరగాయలు గుండె ధమనులను శుభ్రంగా ఉంచడంలో, రక్తపోటును నియంత్రించడంలో, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో చాలా సహాయపడతాయి. వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్, బ్రోకలీ యొక్క యాంటీఆక్సిడెంట్లు, పాలకూర నైట్రేట్లు కలిసి గుండె ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తాయి. గుండె ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉండటానికి వైద్యులు ఈ కూరగాయలను సాధారణ ఆహారంలో చేర్చుకోవాలని సిఫార్సు చేస్తారు. గుండె ఆరోగ్యానికి వెల్లుల్లి ఉత్తమ సహజ ఔషధంగా పనిచేస్తుంది. ఇందులో అల్లిసిన్ అనే క్రియాశీల సమ్మేళనం ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, రక్తపోటును నియంత్రించడంలో, ధమనులలో పేరుకుపోయిన కొవ్వును క్లీన్ చేయడంలో సహాయపడుతుంది. పచ్చి వెల్లుల్లిని క్రమం తప్పకుండా తినడం వల్ల గుండెపోటు, అడ్డంకి ప్రమాదం తగ్గుతుందని పరిశోధనలో తేలింది. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఒకటి లేదా రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను నమిలి తినడం మంచిది. బ్రోకలీ అనేది ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు కె, సీలతో సమృద్ధిగా ఉన్న సూపర్‌ఫుడ్. ఇది ధమనుల గోడలను బలపరుస్తుంది. వాటిలో మంటను తగ్గిస్తుంది. బ్రోకలీ రక్తపోటును నియంత్రించడంలో, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. బ్రోకలీని ఉడకబెట్టుకుని తినడం లేదా సలాడ్‌లో యాడ్ చేసుకుని తినొచ్చు. పాలకూరలో ఐరన్, ఫోలిక్ యాసిడ్, నైట్రేట్ పుష్కలంగా ఉంటాయి. ఇది రక్తాన్ని శుభ్రపరచడంలో, కండరాలకు ఆక్సిజన్‌ను అందించడంలో, ధమనులను తెరవడంలో సహాయపడుతుంది. నైట్రేట్ శరీరంలోకి ప్రవేశించి నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతుంది. ఇది రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. గుండె అడ్డంకి ప్రమాదాన్ని తగ్గిస్తుంది.


# ఈ మూడు కూరగాయలు పవర్‌ఫుల్..



ఈ రోజుల్లో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా.. అన్ని వయసుల వారిలో గుండె జబ్బులు ఆందోళనకరంగా మారాయి. ముఖ్యంగా గుండె ధమనులలో అడ్డంకులు ఏర్పడటం వల్ల కలిగే హార్ట్ బ్లాకేజ్.. ఒక ప్రమాదకరమైన పరిస్థితి. సకాలంలో చికిత్స అందించకపోతే.. ఇది ఒక్కోసారి ప్రాణాంతకంగా మారుతుంది. హార్ట్ బ్లాకేజీ.. దీనికి ప్రధాన కారణం అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు..

పెద్దగా పట్టించుకోరు.. కానీ, ఈ మూడు కూరగాయలు పవర్‌ఫుల్.. గుండెపోటు ప్రమాదాన్ని ఇట్టే తగ్గిస్తాయి.ఈ రోజుల్లో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా.. అన్ని వయసుల వారిలో గుండె జబ్బులు ఆందోళనకరంగా మారాయి. ముఖ్యంగా గుండె ధమనులలో అడ్డంకులు ఏర్పడటం వల్ల కలిగే హార్ట్ బ్లాకేజ్.. ఒక ప్రమాదకరమైన పరిస్థితి. సకాలంలో చికిత్స అందించకపోతే.. ఇది ఒక్కోసారి ప్రాణాంతకంగా మారుతుంది. హార్ట్ బ్లాకేజీ.. దీనికి ప్రధాన కారణం అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు.. పెరుగుతున్న ఒత్తిడి.. కానీ సరైన సమయంలో కొన్ని అవసరమైన మార్పులు చేస్తే, ఈ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గించవచ్చంటున్నారు నిపుణులు.. గుండె జబ్బులను నివారించాలనుకుంటే.. ఈ రోజు నుండి ఈ మూడు కూరగాయలను మీ ప్లేట్‌లో చేర్చుకోండి. చిన్న చిన్న ఆరోగ్యకరమైన అలవాట్లు పెద్ద తేడాను కలిగిస్తాయి. వైద్యుల అభిప్రాయం ప్రకారం.. వెల్లుల్లి, బ్రోకలీ, పాలకూర వంటి కొన్ని సహజ కూరగాయలు గుండె ధమనులను శుభ్రంగా ఉంచడంలో, రక్తపోటును నియంత్రించడంలో, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో చాలా సహాయపడతాయి. వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్, బ్రోకలీలోని యాంటీఆక్సిడెంట్లు, పాలకూరలోని నైట్రేట్లు కలిసి గుండెను బలోపేతం చేస్తాయి.. ఇంకా బ్లాకేజ్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గుండె చాలా కాలం పాటు ఆరోగ్యంగా ఉండటానికి ఈ కూరగాయలను సాధారణ ఆహారంలో చేర్చుకోవాలని వైద్యులు కూడా సిఫార్సు చేస్తున్నారు. ఈ కూరగాయలు తినడం వల్ల గుండెపోటు రాకుండా ఎలా సహాయపడుతుంది..? వైద్యులు కూడా వీటిని ఆహారంలో చేర్చుకోవాలని ఎందుకు సిఫార్సు చేస్తారో ఘజియాబాద్ జిల్లా ఆసుపత్రిలోని డైటీషియన్ డాక్టర్ అనామిక సింగ్ వివరించారు.. అనామిక సింగ్ మాట్లాడుతూ.. ఈ మూడు కూరగాయలు సూపర్‌ఫుడ్ అని.. వాటిని తప్పనిసరిగా ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. వెల్లుల్లి గుండె ఆరోగ్యానికి ఉత్తమమైన సహజ ఔషధంగా పరిగణించబడుతుంది. ఇందులో అల్లిసిన్ అనే క్రియాశీల సమ్మేళనం ఉంటుంది.. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, రక్తపోటును నియంత్రించడంలో, ధమనులలో పేరుకుపోయిన కొవ్వును తొలగించడంలో సహాయపడుతుంది. పచ్చి వెల్లుల్లిని క్రమం తప్పకుండా తినడం వల్ల గుండెపోటు, గుండెజబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుందని పరిశోధనలో తేలింది. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఒకటి లేదా రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను నమిలి తినండి. పాలకూరలో ఐరన్, ఫోలిక్ యాసిడ్, నైట్రేట్ పుష్కలంగా ఉంటాయి.. ఇవి రక్తాన్ని శుభ్రపరచడంలో, కండరాలకు ఆక్సిజన్‌ను అందించడంలో, ధమనులను తెరవడంలో సహాయపడతాయి.

# గుడ్లు తింటే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందా..?



గుడ్లు ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఉండే ప్రోటీన్, ఇతర పోషకాలు శరీరానికి శక్తిని అందించడంలో, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. గుడ్లలో కొలెస్ట్రాల్ ఉంటుంది. గుడ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. ప్రతి రోజు గుడ్లు తినాలని వైద్యులు సూచిస్తారు. ఇది మన శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. గుడ్డులో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. విటమిన్ ఎ, ఫోలేట్, పాంటోథెనిక్ యాసిడ్, విటమిన్ బి12, రిబోఫ్లేవిన్ (విటమిన్ బి2), విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ బి6, కాల్షియం, జింక్, క్యాలరీ ప్రోటీన్, ఫాస్పరస్, సెలీనియం వంటి పోషకాలు గుడ్లలో కనిపిస్తాయి. ఇది కండరాలను మరమ్మత్తు చేయడంలో సహాయపడుతుంది. దీనితో పాటు మొత్తం ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో కొలెస్ట్రాల్ కూడా ఉంటుంది. ఒక గుడ్డులో 186ఎస్త్ర ఉంటుంది. ప్రతిరోజూ ఒక గుడ్డు తినడం వల్ల నణూ కొలెస్ట్రాల్ పెరుగుతుందని, నణూ కొలెస్ట్రాల్ తగ్గుతుందని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి. హెచ్‌డీఎల్‌ను మంచి కొలెస్ట్రాల్ అంటారు. మంచి మొత్తంలో హెచ్‌డీఎల్ ఉన్నవారు.. వారికి గుండె సంబంధిత సమస్యలు, ఒత్తిడి, అనేక ఆరోగ్య సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుంది. ఇటీవల ఒక అధ్యయనం ప్రకారం గుడ్లు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ అంటే నణూ తగ్గుతుందని తేలింది. ప్రజలు అల్పాహారం లేదా స్నాక్స్ సమయంలో గుడ్లు తినడానికి ఇష్టపడతారు. అందుకే ఇది ఆరోగ్యానికి నిజంగా ప్రయోజనకరంగా ఉందా అనే ప్రశ్న తలెత్తుతుంది. ఉడికించిన గుడ్ల నుండి పాన్‌ఫ్రైడ్ వరకు.. గుడ్ల విషయానికి వస్తే వివిధ సర్వేల్లో వివిధ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సౌత్ ఆస్ట్రేలియా వర్సిటీ పరిశోధకలు కీలక విషయాలు వెల్లడిరచారు. గుడ్డు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని తేలింది. కొలెస్ట్రాల్, సాచ్యురేటెడ్ ఫ్యాట్ ప్రభావాలను విడిగా పరిశీలించాక ఈ విషయాన్ని కనుగొన్నట్లు తెలిపారు. గుడ్లను.. అధిక కొలెస్ట్రాల్, తక్కువ సాచ్యురేటెడ్ ఫ్యాట్ ఉన్న ఆహారాలతో కలిపి తిన్నప్పుడు.. చెడు కొలెస్ట్రాల్ పెరగదని పరిశోధకులు చెబుతున్నారు. బదులుగా మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెరుగుతుందన్నారు. 61 మందిని ఎంపిక చేసి.. వారికి 5 వారాల పాటు మూడు వేర్వేరు ఆహారాలను ఇచ్చారు. మొదటి ఆహారంలో అధిక కొలెస్ట్రాల్, తక్కువ సాచ్యురేటెడ్ ఫ్యాట్ ఉన్న ఆహారాలు ఉన్నాయి. రెండవ ఆహారంలో తక్కువ కొలెస్ట్రాల్, ఎక్కువ సాచ్యురేటెడ్ ఫ్యాట్ ఉన్న ఆహారాలు ఇచ్చారు. మూడవ దానిలో అధిక కొలెస్ట్రాల్, అధిక సాచ్యురేటెడ్ ఫ్యాట్ ఉన్న ఆహారాలు ఉన్నాయి. వీటితో పాటు ఒక గుడ్డు కూడా ఉంది.సాచ్యురేటెడ్ ఫ్యాట్ ఉండే ఆహారాలు నణూ కొలెస్ట్రాల్ స్థాయిని పెంచడానికి పనిచేస్తాయని ఈ పరిశోధనలో తేలింది.



# అల్లం, పసుపు నీరు బెనిఫిట్స్..

అల్లంతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. క్రమం తప్పకుండా ఇలా చేస్తూ ఉంటే.. త్వరలోనే అధిక బరువు సమస్య తగ్గడం నుంచి చెడు కొలొస్ట్రాల్?ని దూరం చేసేంత వరకు అనేక లాభాలు ఉన్నాయని చెబుతున్నారు. అల్లం నీటిలో కాస్త పసుపు కలిపి తాగితే రెట్టింపుల లాభాలు అంటున్నారు. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. శరీరంలోని కఫం మొత్తం కరిగిపోతుంది. ఉదయాన్నే అల్లం నీరు తాగటం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి రక్షణ లభిస్తుంది. ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గుతాయి. ఈ నీళ్లను రోజూ పరగడుపునే తాగుతుంటే కీళ్లు, మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.. అల్లం నీటితో మైగ్రేన్‌ని తగ్గించొచ్చు అని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.అల్లం నీరు చెడు కొలొస్ట్రాల్?ని తొలగిస్తుంది. కొలొస్ట్రాల్ లెవల్స్‌ని తగ్గిస్తుంది. దీంతో గుండెకు ఎంతో మేలు జరుగుతుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. శరీరంలో రక్త సరఫరా పెరుగుతుంది. బీపీ తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునేవారు తప్పనిసరిగా అల్లం నీరు తీసుకోవాల్సిందే అంటున్నారు నిపుణులు.అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. ఫలితంగా క్యాన్సర్ వంటి వ్యాధులు దరిచేరకుండా అడ్డుకోవచ్చు అంటున్నారు నిపుణులు. పసుపులోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువే. ఇవి క్యాన్సర్ కణాలు పెరగకుండా చూస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో అల్లం, పసుపు నీళ్లను తాగితే చాలు, చర్మానికి తేమ లభించి మృదువుగా మారుతుంది. చర్మం పగలకుండా కాంతివంతంగా మారుతుంది. చర్మంపై ఉండే మొటిమలు, మచ్చలు కూడా తగ్గిపోతాయి. చర్మం ప్రకాశిస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. గ్యాస్ట్రిక్ యాసిడ్ ఉత్పత్తిని తగ్గించడంలో అల్లం నీరు అద్భుత ఔషధంగా సహాయపడుతుంది. అల్లం నీరు వాంతులు, వికారాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం నీరు తయారి కోసం చిన్న అల్లం తీసుకుని ముక్కలుగా కట్ చేసుకోవాలి. కప్పు నీళ్లు గోరువెచ్చగా మరిగించండి. ఆ తర్వాత ఆ నీటిలో అల్లం వేయండి. 10 నిమిషాలు అలా ఉంచండి. నీళ్లల్లో నుంచి అల్లం తీసి, ఆ నీటిని తాగండి.

# పిల్లలు ఆరోగ్యంగా ఉండాలా..?

మీ బిడ్డ తరచుగా జలుబు లేదా జ్వరంతో బాధపడుతున్నారా? మందులు లేకుండా మీ బిడ్డ రోగనిరోధక శక్తి బలంగా ఉండాలని మీరు కోరుకుంటున్నారా? అయితే మీకు కావలసిందల్లా మీ వంటగదిలో మీరు చేసే కొన్ని ఆహారాలు. ఈ రోజుల్లో మారుతున్న వాతావరణం, కాలుష్యం, చెడు ఆహారపు అలవాట్ల వల్ల పిల్లల రోగనిరోధక శక్తి దెబ్బతింటోంది. పిల్లలు తరచుగా అనారోగ్యానికి గురవుతున్నారు. జలుబు, జ్వరం లేదా కడుపు సమస్యలు సర్వసాధారణంగా మారాయి. అటువంటి పరిస్థితిలో వారి రోగనిరోధక శక్తిని బలోపేతానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే బాల్యంలో తల్లి పాలు తాగకపోవడం, తప్పుడు ఆహారపు అలవాట్లు కూడా రోగనిరోధక శక్తి బలహీనపడటానికి కారణం కావచ్చు. పిల్లల రోగనిరోధక శక్తి బలంగా ఉండడానికి, మందులకు బదులు, మొదట ఇంటి చిట్కాలు, సహజ పద్ధతులను పాటించాలి. ఇవి సురక్షితమైనవి, శరీరానికి ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. మీ బిడ్డ ఆరోగ్యంగా, వ్యాధుల నుండి దూరంగా ఉండాలని మీరు కోరుకుంటే, నేటి నుండేఈ ఇంటి చిట్కాలను ఫాలో అవ్వండి. పసుపు పాలు: పసుపులో క్రిమినాశక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. రాత్రి పడుకునే ముందు పిల్లలకు గోరువెచ్చని పాలలో అర టీస్పూన్ పసుపు కలిపి ఇవ్వడం రోగనిరోధక శక్తి పెరగడానికి సహాయపడుతుంది. ఇది వ్యాధులతో పోరాడే శక్తిని పెంచుతుంది.ఉసిరి - తేనె వినియోగం: ఉసిరి విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఉసిరి రసాన్ని కొద్దిగా తేనెతో కలిపి ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో పిల్లలకు ఇవ్వవచ్చు. ఇది రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచుతుంది. తులసి - అల్లం టీ: తులసి - అల్లం రెండూ వైరస్‌లు, బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడతాయి. ఈ రెండు పదార్థాలతో తయారు చేసిన గోరువెచ్చని హెర్బల్ టీని పిల్లలకు తక్కువ పరిమాణంలో ఇవ్వవచ్చు. చక్కెరకు బదులుగా కొద్దిగా తేనె కలపాలని గుర్తుంచుకోండి. ఖర్జూరాలు -ఎండిన పండ్లు: ఖర్జూరాలు, ఎండిన ఖర్జూరాలు వంటి ఎండిన పండ్లు శరీరానికి బలాన్ని ఇస్తాయి. శీతాకాలంలో వాటిని తీసుకోవడం పిల్లల రోగనిరోధక శక్తికి మంచిది. వారికి ఇవ్వడానికి ఉత్తమ మార్గం వాటిని పాలలో ఉడకబెట్టడం. ఇది శక్తిని అందిస్తుంది. జలుబు, దగ్గును నివారిస్తుంది. చ్యవనప్రాష్ ఆయుర్వేద మూలికలతో తయారు చేస్తారు. ఇది పిల్లల రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఉదయం అల్పాహారానికి ముందు ఒక టీస్పూన్ చ్యవనప్రాష్ ఇవ్వడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంలో, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# చేసింది ఒకే ఒక్క సినిమా... ఇప్పుడు వేల కోట్ల ఆస్తి..!

సినిమా ఇండస్ట్రీలో ఒక్క మంచి హిట్‌తో ఫేమస్ అయి.. తర్వాత కనిపించకుండా పోయిన వాళ్లు కొందరున్నారు. అలాంటి వారిలో హీరోయిన్ గాయత్రి జోషి ఒకరు. 2004లో వచ్చిన 'స్వదేశ్' సినిమాలో షారుక్ ఖాన్‌కు జోడీగా నటించింది. ఇదే ఆమె మొదటి సినిమా, ఇదే చివరిది కూడా. ఆ ఒక్క సినిమాతోనే ఫుల్ మార్కులు కొట్టిన గాయత్రి.. సినీ జీవితాన్ని వదిలేసి పూర్తిగా ఫ్యామిలీ లైఫ్ లీడ్ చేస్తోంది. ఒక్క హిట్ మూవీతో ఫేమ్.. ఆపై గుడ్‌బై..! 'స్వదేశ్' సినిమా అప్పట్లో బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆడకపోయినా.. కథ, నటీనటుల పెర్ఫామెన్స్‌కు మంచి పేరు వచ్చింది. గాయత్రి జోషి తన నటనతో ఆకట్టుకుంది. కానీ ఆ సినిమా తర్వాత మరో సినిమా చేయకుండా చిత్ర పరిశ్రమకు గుడ్‌బై చెప్పింది. అప్పట్లో మోడలింగ్ చేసి వచ్చిన గాయత్రి.. వెనక్కి తిరిగి చూసుకోలేదు. 2005లో గాయత్రి.. ప్రముఖ బిల్డర్, ఒబెరాయ్ రియల్టీ %జజుూ% వికాస్ ఒబెరాయ్‌ను మ్యారేజ్ చేసుకుంది. పెళ్లైన తర్వాత ఆమె పూర్తిగా ఫ్యామిలీ లైఫ్ పైనే పెట్టింది. ప్రస్తుతం ఈ దంపతులు ఇద్దరు పిల్లలతో కలిసి ముంబైలో విలాసవంతమైన ఇంట్లో జీవిస్తున్నారు. వికాస్ ఒబెరాయ్ తండ్రి రణ్‌బీర్ ఒబెరాయ్ రియల్ ఎస్టేట్ వ్యాపారి. అదే బిజినెస్‌ను కొనసాగిస్తూ.. వికాస్ వేల కోట్ల ఆస్తులు సంపాదించాడు. 'ఒబెరాయ్ రియల్టీ' కంపెనీ ద్వారా ముంబైలో భారీ ప్రాజెక్ట్స్ నిర్మించాడు. వాటిలో ప్రముఖమైనది '360 వెస్ట్ ప్రాజెక్ట్'. ఈ ప్రాజెక్ట్‌లో అనేకమంది సెలబ్రిటీలు ఇళ్లను కొనుగోలు చేశారు. షాహిద్ కపూర్, అక్షయ్ కుమార్, అభిషేక్ బచ్చన్ వంటి స్టార్లు ఆ లిస్టులో ఉన్నారు. ఈ ప్రాజెక్ట్‌లోని అపార్ట్‌మెంట్లు 4%దీనఖ, 5దీనఖ% విభాగాల్లో ఉన్నాయి. ఒక్క అపార్ట్‌మెంట్ ధర రూ. 45 కోట్లు నుంచి రూ. 57 కోట్ల వరకు ఉంటుంది. గాయత్రి%%వికాస్ దంపతులు ఈ టవర్‌లోనే నివసిస్తున్నారు. ఇది రెసిడెన్షియల్ ఫ్లోర్స్‌తో పాటు %Rఙ్ఓజaతీశ్రీ శీఅ% హోటల్‌తో కూడిన ప్రీమియం ప్రాజెక్ట్. భారీ ఫిట్నెస్ సెంటర్లు, జిమ్‌లు, పూల్స్, ప్లే గ్రౌండ్స్‌తో నిండి ఉంటుంది. ఒక్క సినిమా చేసినా.. ఆమె ఇచ్చిన ఇంపాక్ట్ అంతా ఇంతా కాదు. సినిమాలకు దూరమైనా.. గాయత్రి ఇప్పుడు కోట్ల రూపాయల విలువైన ఇంట్లో, బిలియనీర్ భర్తతో లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. ప్రస్తుతం వికాస్ ఒబెరాయ్ నెట్‌వర్త్ దాదాపు రూ. 45,000 కోట్లు. గాయత్రి జీవితం చూసి పలువురు 'ఫెయిరీ టేల్ లైఫ్' అంటున్నారు..!


# పెళ్లి గురించి ఓపెన్ అయిన ఇద్దరు స్టార్ హీరోయిన్లు

ఒకప్పుడు అంటే పెళ్లి గురించి మాట్లాడాలంటే ఒకటికి పదిసార్లు ఆలోచించేవాళ్లు మన హీరోయిన్లు. కానీ ఇప్పుడలా కాదు.. మనసులో ఉన్నదున్నట్లు బయటికి చెప్పేస్తున్నారు. తాజాగా ఇద్దరు స్టార్ హీరోయిన్లు కూడా కెరీర్ పీక్ స్టేజీలో ఉండగానే పెళ్లి గురించి ఓపెన్ అయిపోయారు.. ఇందులో ఒకరు శ్రీమతి అయ్యేందుకు సిద్ధంగా ఉంటే.. ఇంకొకరు ఎప్పటికీ కానంటున్నారు. ఇంతకీ ఎవరా ఇద్దరు..?

ఇండస్ట్రీలో పెళ్లిళ్ళ సీజన్ నడుస్తుందిప్పుడు.. పైగా ఒకప్పట్లా పెళ్లైతే హీరోయిన్లకు అవకాశాలు రావు అనే భయం కూడా లేదిప్పుడు. కియారా అద్వానీ, కీర్తి సురేష్ లాంటి బ్యూటీస్ హాయిగా పెళ్లి తర్వాత కూడా వరస సినిమాలు చేస్తూనే ఉన్నారు. అందుకే ఏ వయసులో జరగాల్సిన ముచ్చట.. ఆ వయసులో జరగాలంటున్నారు మన హీరోయిన్లు. పెళ్లి గురించి ఇండస్ట్రీలో మరో ఇద్దరు హీరోయిన్లు ఓపెన్ అయ్యారిప్పుడు. అందులో శృతి హాసన్ ఒపీనియన్ చాలా విభిన్నంగా ఉంది. ఎంతైనా కమల్ హాసన్ కూతురు కదా.. కాస్త విలక్షణంగానే ఆలోచిస్తుంది ఈ బ్యూటీ. పెళ్లి తన కప్ ఆఫ్ టీ కాదంటున్నారు శృతి. రిలేషన్ ఎంజాయ్ చేస్తాను కానీ మ్యారేజ్ మాత్రం తనకు సెట్ అవ్వదంటున్నారు ఈ బ్యూటీ. ఇప్పటికే మూడు సీరియస్ రిలేషన్ షిప్స్‌లో ఉన్నారు శృతి హాసన్. కొన్నేళ్లుగా శాంతను హజారికతో డేటింగ్ చేస్తున్నారు ఈ బ్యూటీ. తనకు రిలేషన్ వరకు ఓకే గానీ.. పెళ్ళి అంటే భయమని.. మధ్యలో వదిలేస్తే తాను ఆ బాధ భరించలేనంటున్నారు ఈ భామ. అందుకే పెళ్లికి మాత్రం నో అంటున్నారు శృతి హాసన్. పెళ్లిపై మృణాళ్ ఠాకూర్ వర్షన్ మరోలా ఉంది. తనకు త్వరగా అమ్మ అవ్వాలని ఉందని.. పిల్లలతో లైఫ్



ఎంజాయ్ చేయాలని ఉందంటూ చెప్పుకొచ్చారు. పెళ్ళి, పిల్లలు.. ఓ మంచి జీవితం అంటున్నారు ఈ బ్యూటీ. కాకపోతే పెళ్లి ఇప్పట్లో ఉండదని.. ప్రస్తుతం కెరీర్‌పై ఫోకస్ చేస్తున్నానన్నారు మృణాళ్. మొత్తానికి మన హీరోయిన్లకు పెళ్లిపై ఒక్కొక్కరికీ ఒక్కో ఒపీనియన్ ఉందన్నమాట.





# నిన్ను అత్యాచారం చేసి చంపేస్తాం.. హీరో ఫ్యాన్స్ బెదిరింపులు

కోలీవుడ్ నటి దివ్య స్పందన అలియాస్ రమ్య గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగులో కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన అభి సినిమాలో హీరోయిన్ గా నటించి మెప్పించింది. ఆ తరువాత సూర్య సన్నాఫ్ కృష్ణన్ సినిమాతో రమ్య మరింత గుర్తింపు తెచ్చుకుంది. ఇక సినిమాల కంటే ఎక్కువ వివాదాల ద్వారా పేరు తెచ్చుకుంది రమ్య. ఇక ఈ మధ్యనే ఆమె కన్నడ నటుడు దర్శన్ వివాదంలో తల దూర్చింది. ప్రియురాలిపై మోజుతో దర్శన్.. అభిమాని అయినా రేణుకా స్వామిని హత్య చేసిన విషయం తెల్సిందే. ఆ కేసు నేపథ్యంలోనే దర్శన్ జైలుకు కూడా వెళ్ళాడు. ఇక ఈ హత్య వలన దర్శన్ పై చాలా ట్రోలింగ్ జరిగింది. రమ్య కూడా సోషల్ మీడియా వేదికగా దర్శన్ పై నోరుపారేసుకుంది. లక్షలాది మంది అభిమానులను సంపాదించుకున్న దర్శన్ సరిదిద్దుకోలేని తప్పు చేశాడని, ప్రియురాలి కోసం ఒక నిండు ప్రాణాన్ని ఎలా తీయగలిగాడు అంటూ ఫైర్ అయ్యింది. ఇది పద్దతి కాదని, దర్శన్ కు శిక్ష పడాలని కోరింది. ఇక రమ్య వ్యాఖ్యలపై దర్శన్ అభిమానులు ఫైర్ అయ్యారు. తమ హీరోనే విమర్శిస్తుందా అని మండిపడుతూ అసభ్యమైన పదజాలంతో రమ్యపై ట్రోలింగ్ చేయడం మొదలుపెట్టారు. ఈమధ్య ఇంకా రెచ్చిపోయి అత్యాచారం చేసి చంపేస్తామని కాల్స్ చేసి బెదిరిస్తున్నారని రమ్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్శన్ అభిమానులు తనను బెదిరిస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కమిషనర్ ను కలిసి డిమాండ్ చేయనుంది. రేణుకా స్వామి బదులు నిన్ను హత్య చేయాల్సింది.. మా హీరోనే అంటావా.. అంటూ సోషల్ మీడియాలో తనకు హత్యా బెదిరింపులు వస్తున్నాయని, సోషల్ మీడియా వచ్చాకా ఇలాంటివి పెరిగిపోయాయని ఆమె చెప్పుకొచ్చింది.

# ధనుష్ హీరోగా ఏపీజే అబ్దుల్ కలాం బయోపిక్..!

భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం చాలా మందికి ఆదర్శం. "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా"గా పేరుగాంచిన కలాం స్ఫూర్తిదాయక జీవితం ఆధారంగా బయోపిక్‌ని రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి 'కలాం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఇందులో ప్రముఖ నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటుడు ధనుష్ ప్రధాన పాత్రలో నటించనుండటం విశేషం. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను కేన్స్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో అధికారికంగా ప్రకటించారు. ఆ తర్వాత ఆసక్తికరమైన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఇక ఈ రోజు ధనుష్ బర్త్ డే సందర్భంగా కలాం మూవీ నుండి ధనుష్‌కి సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. అబ్దుల్ కలాం పాత్రని ధనుష్ పోషించిన విధానం రాబోయే సంవత్సరాలలో చర్చనీయాంశం అవుతుంది. త్వరలోనే కలాం మూవీ షూటింగ్ ప్రారంభం కానుందని మేకర్స్ ప్రకటించారు. ఇప్పుడు ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుంది. ఈ చిత్రానికి 'తానాజీ', 'ఆదిపురుష్' సినిమాలతో గుర్తింపు పొందిన ఓం రౌత్ దర్శకత్వం వహించనున్నారు.అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్టైన్మెంట్స్, టీ-సిరీస్ సంస్థలు కలిసి ఈ సినిమా నిర్మాణ బాధ్యతలు చేపట్టాయి. నిర్మాతలుగా అభిషేక్ అగర్వాల్, అనిల్ సుంకర, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ వ్యవహరిస్తున్నారు. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు ఒక మహోన్నత ప్రయాణం త్వరలో ప్రారంభమవుతోంది. భారత మిస్సైల్ మ్యాన్ వెండితెరపైకి రాబోతున్నారు. ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఓం రౌత్ గతంలో ప్రభాస్‌తో రూపొందించిన 'ఆదిపురుష్' సినిమా పెద్దగా సక్సెస్ కాకపోయినా, కలాం బయోపిక్‌తో మళ్లీ సీరియస్ సినిమా మేకింగ్‌కి సిద్ధమయ్యారు. ఆయన ఫిల్మోగ్రఫీ చూస్తే, ఎక్కువగా జీవిత చరిత్రలనే తెరకెక్కించారు. బాల గంగాధర్ తిలక్ బయోపిక్ గా 'లోకమాన్య', 'తానాజీ' కథతో హిస్టారికల్ మూవీ, శ్రీరాముడి స్టోరీతో 'ఆదిపురుష్' సినిమాలు రూపొందించారు. ఇప్పుడు కలాం బయోపిక్ బాధ్యతను భుజానికి ఎత్తుకోగా, ఈ సినిమాతో తన సత్తా చాటాలని కోరుకుంటున్నారు . రామేశ్వరంకి చెందిన కలాం నిరాడంబర కుటుంబం నుంచి వచ్చి ప్రతిష్టాత్మక సంస్థల్లో పని చేసి, దేశానికి అద్భుతమైన సేవలందించారు అబ్దుల్ కలాం. భారతదేశ 11వ రాష్ట్రపతిగా, ఒక గొప్ప శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు.






# శర్వానంద్ నారి నారి నడుమ మురారి రిలీజయ్యేది ఎప్పుడో..?

కథను నమ్మి సినిమాలు చేసే అతికొద్ది మంది టాలీవుడ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు శర్వానంద్. గతేడాది చివరగా మనమే సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు శర్వానంద్. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి నారి నారి నడుమ మురారి. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. ఈ మూవీ విడుదల తేదీని ఇప్పటికీ ఫైనల్ చేయకపోవడానికి కారణమేంటని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్ ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. మేకర్స్ ఓటీటీ డీల్ ఫైనలైజ్ చేసే పనిలో ఉన్న కారణంగా విడుదల తేదీ ప్రకటించడంలో ఆలస్యం జరుగుతుందట. ఓటీటీ డీల్ సినిమా బిజినెస్‌లో చాలా కీలక పాత్ర పోషిస్తుందని తెలిసిందే. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఫన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతుంది. ఈ చిత్రంలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్, ఏజెంట్ ఫేం సాక్షి వైద్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ఇరువురు భామల కౌగిలిలో స్వామి , ఇరుకున పడి నీవు నలిగితివా అంటూ షేర్ చేసిన పోస్టర్ ఒకటి నెట్టింట హైప్ క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర తెరకెక్కిస్తున్నారు. శర్వానంద్ మరోవైపు అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో శర్వా36లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది.

# పవన్ కళ్యాణ్ అంటే పిచ్చి..

సినిమాలు, రాజకీయాలు రెండిరట్లోనూ చిత్తశుద్ధితో పని చేస్తున్న పవర్ స్టార్‌కు దేశ వ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులున్నారు. అందులో వీరాభిమానులు కూడా ఉన్నారు. వారిలో తాజాగా తెరపైకి వచ్చిన నటి నివేతా మనోజ్. పవన్ కళ్యాణ్ నటించిన 'హరి హర వీరమల్లు' ఇటీవల థియేటర్లలో విడుదలైంది.ఈ సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించింది. కొద్ది సంవత్సరాలుగా టాలీవుడ్‌లో ప్రయోగాత్మక పాత్రలు చేస్తూ వస్తున్న నివేతా మనోజ్ ఈ సినిమాలో అందరిని ఆకర్షించిన పాత్ర చేయకపోయిన, హరిహర వీరమల్లు సక్సెస్ మీట్‌లో ఆమె ప్రవర్తన మాత్రం దేశవ్యాప్తంగా అభిమానుల దృష్టిని ఆకర్షించింది. సక్సెస్ మీట్ వేదికపై నివేతా, పవన్ కళ్యాణ్ పాదాలకు నమస్కరించడం, ఆయనతో ఫోటో దిగుతూ ఆనందోత్సాహంతో స్టేజ్‌పైనే గంతులు వేయడం అన్నీ నెట్టింట్లో హాట్ టాపిక్ అయ్యాయి. ఈ ఒక్క వీడియోతో ఆమె పేరు గూగుల్ ట్రెండిరగ్‌లోకి వచ్చేసింది. అప్పటి నుంచి ఆమె ఇచ్చిన ఇంటర్వ్యూలు వైరల్ అవుతున్నాయి. తాజాగా నివేతా ఓ ఇంటర్వ్యూలో చెప్పిన విషయాలు అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాయి. పవన్ కళ్యాణ్ తాగిన వాటర్ బాటిల్‌ని దాచుకుందని, ఆయన



వాడిన మాస్క్‌ని తీసుకెళ్లి, తన ముక్కుకి పెట్టుకొని సంతోషపడిరదని పేర్కొంది. సెట్స్‌లో పవన్ కళ్యాణ్ తో మాట్లాడకపోయిన ఆయన పీల్చిన గాలిని నేను పీలుస్తున్నాననే ఆనందం చాలా ఉంది. ఆయనకి వాటర్ ఇచ్చిన బాయ్ నాకు కూడా ఇస్తాడు కాబట్టి చాలా మురిసిపోయానని పేర్కొంది నివేతా. దీన్ని పిచ్చి అంటారంటే.. ఇది పిచ్చేనండీ అంటూ ఆసక్తికర కామెంట్స్ చేసింది నివేతా. ఈ అమ్మడు నటించిన చిత్రాలు ఎక్కువగా గుర్తింపు రాలేకపోయినా, 'డార్లింగ్'లో ఓ చిన్న పాత్రతో ప్రారంభమైన ఆమె ప్రయాణం, ఇప్పుడు పవన్ ఫ్యాన్‌గా ఆమెకే ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. పవన్ కళ్యాణ్‌తో కలిసి పనిచేసిన 35 రోజుల అనుభవాన్ని తను జీవితాంతం మరిచిపోలేనని చెబుతోంది.

# మీకోసం ప్రాణం పెట్టి సినిమాలు చేస్తా : విజయ్ దేవరకొండ

'మీ అభిమానం దేవుడిచ్చిన వరం. హిట్ అయినా, ఫ్లాప్ అయినా నాపై అదే ప్రేమ. నా హిట్ కోసం ఇండస్ట్రీలో కూడా చాలామంది ఎదురుచూస్తున్నారు. నా విజయాన్ని కోరుకుంటున్న మీ అందరికోసం వ్యక్తిగతంగా కూడా ఏదో ఒకటి చేయాలని ఉంది. ఇకనుంచి మీ గౌరవాన్ని పెంచే సినిమాలే చేస్తా. మీ కోసం ప్రాణం పెట్టి సినిమాలు చేస్తా' అని అభిమానులను ఉద్దేశించి విజయ్ దేవరకొండ అన్నారు. ఆయన హీరోగా రూపొందిన యాక్షన్ అడ్వెంచర్ 'కింగ్డమ్'. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ క్రియేషన్స్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ మాట్లాడారు. ఇంకా చెబుతూ 'మొన్న ఫ్యాన్స్‌మీట్‌లో రెండువేల మంది నన్ను కలిశారు. 'అన్నా ఈసారి మనం హిట్ కొడుతున్నామన్నా..మనం టాప్‌లో కూసుంటామన్నా.. నువ్వు కాదు మనం కొడుతున్నాం' అని అభిమానులు చెప్పడం ఎంతో ఆనందాన్నిచ్చింది. అందుకే నా శక్తి ఉన్నంతవరకు పనిచేస్తూ మీ అందరి జీవితాల్లో ఏదో ఒక అవసరం కోసం నా తరపున కాంట్రిబ్యూట్ చేస్తా. అది నా బాధ్యత. ఇక సినిమా విషయానికొస్తే.. ఇది గౌతమ్ తిన్ననూరి సినిమా. ఇప్పటికీ ఆయన సినిమా పనిమీదే ఉన్నారు. మంచి సినిమా ఇవ్వాలనే కసితో పనిచేస్తున్నారు. ఇక అనిరుధ్ తన మ్యూజిక్‌తో సినిమాను మరోస్థాయిలో నిలబెట్టాడు. నవీన్‌నూలి తన ఎడిటింగ్‌తో సినిమాకు ప్రాణం పోసి మంచి ప్రొడక్ట్ ఇచ్చారు. భాగ్యశ్రీబోర్సే, సత్యదేవ్, వెంకటేష్ అద్భుతంగా నటించారు. మొత్తంగా ఇది నిర్మాత నాగవంశీ కింగ్డమ్.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in